


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 16-04-2023 సంపుటి : 04 సంచిక : 200 పేజీలు : 4 వెల : రూ 3-00

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ రగడ

## రంగంలోకి దిగిన మాజీ జెడి లక్ష్మీనారాయణ
## ప్రజల తరఫున బిడ్‌లో పాల్గొంటానని ప్రకటన
## కేంద్రం తీరుపై మండిపడ్డ మాజీ అధికారి




విశాఖపట్టణం,ఏప్రిల్15: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలతో పాటు.. జాతీయ రాజకీయాల్లో సైతం కలకలం రేపుతోంది. ప్రైవేటీకరణ అంశంతో మొదలైన రాజకీయాలు.. బిడ్ల వరకు చేరుకుంది. కేంద్రం ప్రైవేటికరణ విషయంలో వెనక్కి తగ్గకపోవడం.. తెలంగాణ ప్రభుత్వం సైతం బిడ్ వేసేందుకు ఆసక్తి చూపడం.. లాంటి ఘటనలతో రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఈ క్రమంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. బిడ్‌లో పాల్గొనేందుకు కొత్త శక్తులు చేస్తున్న ప్రయత్నాలు ఆసక్తికరంగా మారాయి. స్టీల్ ప్లాంట్ బిడ్‌లో మాజీ జేడీ లక్ష్మీనారాయణ పాల్గొననున్నారు. జనం తరపున బిడ్‌లో పాల్గొనాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతానికి వివరాలు సస్పెన్స్ అని ప్రకటించిన లక్ష్మీనారాయణ.. ప్రజల తరపున బిడ్‌లో పాల్గొంటున్నట్టు ప్రకటించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్‌లో తాను పాల్గొంటున్నానని వెల్లడించారు. దానికి సంబంధించిన పత్రాలన్నింటితో సిద్ధమవుతున్నానని తెలిపారు. తమ ప్రతిపాదను రిజెక్ట్ చేస్తే కోర్టుకు వెళ్తామని లక్ష్మీనారాయణ తెలిపారు. స్టీల్ ప్లాంట్ పబ్లిక్ సెక్టార్‌లో ఉండాలదన్నది తమ లక్ష్యమని ప్రకటించారు. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సీబీఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ పిలుపిచ్చారు. తెలుగు ప్రజల తరఫున ఈఓఐ బిడ్డింగ్‌లో తాను పాల్గొంటున్నానని.. అన్నారు. కేంద్రం మాటమార్చడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఒక్కొక్కరు 400 రూపాయలు స్టీల్ ప్లాంట్ కోసం వెచ్చిస్తే... మన స్టీల్ ప్లాంట్‌ను మనమే కాపాడుకుంటామని అన్నారు. చరిత్రలోనే నిలిచిపోయే నిర్ణయంగా మారుతుందని అన్నారు. ఫగ్గన్ సింగ్ ఉక్కు సహాయ మంత్రి కాదని.. ఆసహాయ మంత్రి అని ఎద్దేవా చేశారు. ఒక మాట చెప్తే దానికి కట్టుబడి ఉండాలన్నారు. పూటకో మాట మార్చడం సరైన పద్ధతి కాదని జెడి లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను నిరసిస్తూ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు, నిర్వాసితులు భారీ పాదయాత్ర చేపట్టారు. స్టీల్ ప్లాంట్ నుంచి సింహాచలం వరకు ఈ పాదయాత్ర సాగింది. ఉదయమే మొదలైన ఈ పాదయాత్రలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉక్కు సంకల్పయాత్ర పేరుతో ఈ పాదయాత్ర చేపట్టారు. రెండున్నర సంవత్సరాలు చేస్తున్న ఈ పోరాటాన్ని అవసరమైతే మరో రెండున్నర సంవత్సరాలు కొనసాగించేందుకు తామంత సిద్ధమని కార్మికులు ప్రకటించారు. గతంలోనూ కేంద్రం పాస్కోను స్టీల్ ప్లాంట్ అమ్మే ప్రయత్నం చేసిందని దాన్ని తాము దీటుగా తిప్పికొట్టగలిగామని కార్మికులు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం గంట్యాడ, కూర్మన్నపాలెం జంక్షన్ల నుంచి సింహాచలం తొలిమెట్టు వరకు పాదయాత్రలు నిర్వహించనున్నారు. ఉదయం ఆరు గంటలకు ఈ పాదయాత్రలు ప్రారంభమై పాతగాజువాకలో కలుస్తాయి. ఇక్కడి నుంచి సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ కూడా పాదయాత్రలో పాల్గొంటారు. జాతీయ రహదారిపై ఆటోనగర్, విశాఖ డెయిరీ, నాతయ్యపాలెం, ఎన్ఏడీ, గోపాలపట్నం, ప్రహ్లాదపురం మీదుగా సింహాచలం తొలిమెట్టు వరకు పాదయాత్ర సాగనుంది. గాజువాక, డెయిరీ జంక్షన్, ఎన్ఏడీ, గోపాలపట్నం లలో హాల్ట్ ఉంటుందని, భారీఎత్తున ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, నిర్వాసితులు, ఆయా సంఘాల నాయకులు, ప్రజలు ఈ పాదయాత్రలో పాల్గొనాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. 25వ తేదీ ఉదయం స్టీల్‌ప్లాంట్ సీఎండీ, డైరెక్టర్ల బంగళాలు ముట్టడిస్తామని ప్రకటించారు. కాగా విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆగలేదని, ముందుకే సాగుతోందని కేంద్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. గురువారం విశాఖలో పర్యటించిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే.. ప్రైవేటీకరణపై పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. పరిశ్రమను విక్రయించే ఆలోచన లేదని ఉదయం ప్రకటించిన ఆయన.. సాయంత్రానికి మాట మార్చేసి పరిశ్రమను విక్రయించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిందని, ఇప్పటికే సంస్థ లిస్టింగ్‌లో ఉందని వ్యాఖ్యానించడంతో పరిశ్రమ కార్మికులు, ఉద్యోగుల్లో అయోమయం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉక్కు శాఖ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రైవేటీకరణ ప్రక్రియ




నిలిచిపోయిందని కొన్ని మీడియాలో వచ్చిన కథనాలను ఖండించింది. 'విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించి పెట్టబడుల ఉపసంహారణ ప్రక్రియ నిలిచిపోలేదు. నిలిచిపోయిందని కొన్ని మీడియా కథనాలు వచ్చిన నేపథ్యంలో దీనిపై స్పష్టత ఇస్తున్నాం. పెట్టుబడుల ఉపసంహారణ ప్రక్రియ సాగుతోంది. పరిశ్రమ పనితీరు మెరుగుపరచడానికి సంస్థ కృషి చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వమూ మద్దతిస్తోంది' అని పేర్కొంది. దరిమిలా ఇక పరిశ్రమ ప్రైవేటీకరణ ఆగదని తేటతెల్లమైంది. దీనిపై ఉక్కు కార్మిక సంఘాలు భగ్గు మన్నాయి. శుక్రవారం సాయంత్రం స్టీల్‌ప్లాంటు జాతీయ రహదారి గేటు వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను కార్మికులు దహనం చేశారు. 800 రోజులుగా ఉద్యమిస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడంపై మండిపడ్డారు.

# శ్రీ పద్మావతి వైద్య కళాశాలలో రూ.53.62 కోట్లతో అభివృద్ధి పనులు

- టిటిడి విద్యాసంస్థల్లో రెగ్యులర్ బోధనా సిబ్బంది నియామకం
- టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి



తిరుమల, ఏప్రిల్ 15 తిరుపతిలోని స్విమ్స్ పరిధిలో గల శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాలలో టిబి, చెస్ట్, స్కిన్ ఇతర ఐసోలేషన్ వార్డులు, స్టాఫ్ క్వార్టర్స్, హాస్టళ్ల నిర్మాణ పనుల కోసం రూ.53.62 కోట్లు మంజూరు చేసినట్టు టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. టిటిడి ధర్మకర్తలమండలి సమావేశం శనివారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఛైర్మన్ మీడియాకు వెల్లడించారు. టిటిడి అవసరాలకు గాను ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన 12 రకాల ఉత్పత్తుల కొనుగోలుకు ధరల నిర్ణయంపై రైతు సాధికార సంస్థ, మార్క్ ఫెడ్ తో చర్చించేందుకు టీటీడీ బోర్డు సభ్యులు డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీ సనత్ కుమార్, శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో కమిటీ ఏర్పాటు.- అలిపిరి వద్ద గల మార్కెటింగ్ గోడౌన్ వద్ద నూతన గోడౌన్ల నిర్మాణానికి రూ.18 కోట్లు మరియు కోల్డ్ స్టోరేజి నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు.- గుంటూరుకు చెందిన దాత ఆలపాటి తారాదేవి రూ.10 లక్షలతో వెండి కవచాన్ని శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి అందించేందుకు ఆమోదం.- తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఆధునీకరణ పనులకు రూ.3.12 కోట్లతో టెండరుకు ఆమోదం.- న్యూఢిల్లీలోని ఎస్వీ కళాశాలలో ఆడిటోరియం అభివృద్ధి పనుల కోసం రూ.4 కోట్లు మంజూరుకు ఆమోదం.- టిటిడి విద్యాసంస్థల్లో రెగ్యులర్ బోధనా సిబ్బంది నియామకానికి ఆమోదం. ఇప్పటికే పని చేస్తున్న కాంట్రాక్ట్ బోధనా సిబ్బందిని కొనసాగిస్తూనే రెగ్యులర్ ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి ఆమోదం.- ఢిల్లీలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో మే 3 నుంచి 13వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని నిర్ణయం.

# జగనన్నే మా భవిష్యత్తు.. ఇది చారిత్రాత్మక ప్రజా మద్దతు




తాడేపల్లి: గత చంద్రబాబు పాలనకు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకూ ఉన్న తేడాను ప్రజలు గమనించారని, అందుకే ప్రజలంతా మా భవిష్యత్తు నువ్వే జగన్ అంటున్నారని మంత్రి జోగి రమేష్ అన్నారు.ఏడు లక్షల మంది సైన్యం అక్కాచెల్లెమ్మల ఇళ్లకు వెళ్లగా.. వారంతా ఎంతో అభిమానంతో మెగా సర్వేకు సహకరిస్తున్నారని చెప్పారు. వారం రోజుల్లో 63 లక్షల కుటుంబాల సర్వే చేయగా.. సీఎంకు మద్దతు తెలుపుతూ 47 లక్షల మిస్డ్ కాల్స్ వచ్చాయని వెల్లడించారు.ఇది ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకమని, ఇదొక చారిత్రాత్మక ప్రజామద్దతుగా పేర్కొన్నారు. పాదయాత్రలో వైఎస్ జగన్ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని మ్యానిఫెస్టోలో పెట్టడంతో పాటు అవన్నీ పరిష్కరిస్తున్నారని కొనియాడారు.మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. గణాంకాలతో ప్రజలకు జరిగిన మేలును వివరిస్తున్నామన్నారు. మాకు ఓటు వేయని వారికి కూడా సాయం చేశామని, అందరికీ మేలు చేయాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని తెలిపారు. టీడీపీ కోటలు బద్దలు అవుతున్నాయి.. ఏడు లక్షల మంది సైనికులు చేస్తున్న సర్వేలో అదే తేలుతోందని స్పష్టం చేశారు. కరోనా వలన ఆర్థిక సమస్యలు వచ్చినా ఏపీ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతోందని.. సీఎం జగన్ సువర్ణ పాలనలోనే ఇది సాధ్యం అయిందని చెప్పారు.

# భీవండి కేసులో రాహుల్‌కు ఊరట

## ప్రత్యక్ష హాజరుపై కోర్టు మినహాయింపు

న్యూఢిల్లీ,ఏప్రిల్15 :వరుస వివాదాలు..ఎంపీగా అనర్హత వేటు... పలు రాష్ట్రాల్లోపరువు నష్టం దావా కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కాంగ్రెస్ సీనియర్ లీడర్ రాహుల్ గాంధీకి స్వల్ప ఉపశమనం లభించింది. ఓ పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట దొరికింది. రాహుల్ గాంధీపై మహా రాష్ట్రలో పరువు నష్టం కేసు నమోదైంది. ఈ కేసు విచారణలో భాగంగా రాహుల్ గాంధీ ప్రత్యక్ష హాజరు నుంచి కోర్టుకు శాశ్వత మినహాయింపు ఇచ్చింది. తన న్యాయవాది ద్వారా రాహుల్ ఈ మేరకు దరఖాస్తును దాఖలు చేశారు. దీన్ని పరిశీలించిన థానే జిల్లాలోని భివండీ ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ లక్ష్మీకాంత్ సీ వాడికర్....రాహుల్ గాంధీ శాశ్వత మినహాయింపునకు అర్హుడని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే జూన్ 3న ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాధారాలను నమోదు చేస్తామని తెలిపారు. మహాత్మ గాంధీ హత్యకు ఆర్ఎస్ఎస్సే కారణ మంటూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అయితే రాహుల్ గాంధీ మాటలు ఆర్ఎస్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయంటూ 2014లో ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేశ్ కుంటే భివండీ మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ క్రమంలో 2018 జూన్‌లో రాహుల్ గాంధీ కోర్టుకు హాజరయ్యారు. ఆ సమమంలో తాను ఢిల్లీలో ఉంటానని...కాంగ్రెస్ కార్యక్రమా లతో పాటు తోడు ఎంపీగా వయనాడ్ నియోజకవర్గంలో పర్యటించాల్సి ఉంటుందని తనకు కోర్టుకు హాజరయ్యే ందుకు మినహాయింపు ఇవ్వాలని రాహుల్ గాంధీ కోర్టును అభ్యర్థించారు. తనకు బదులుగా తన న్యాయవాదిని అను మతించాలని కోరారు. మరోవైపు ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేష్ కుంటే దాఖలు చేసిన పరువునష్టం దావాలో సాక్ష్యాధారాలను నమోదు చేయడానికి మేజిస్ట్రేట్ జూన్ 3కు వాయిదా వేశారు. హారాష్ట్రలో పరువు నష్టం కేసులో తర్వాతి ఉత్తర్వులు ఇచ్చే వరకు రాహుల్ గాంధీకి కోర్టులో హాజరు నుంచి మినహాయింపు ఉంటుందని భివండీ మేజిస్ట్రేట్ కోర్టు పేర్కొంది.



# చంద్రబాబుకు మంత్రి రోజా సవాల్..

తాడేపల్లి: టీడీపీ అధినేత చంద్రబాబుకు మంత్రి రోజా సవాల్ విసిరారు. మీ మేనిఫెస్టో తెచ్చుకో, మా మేనిఫెస్టో తెస్తాం.. ఎవరి మేనిఫెస్టో పూర్తయిందో ప్రజలను అడుగుదామని ఛాలెంజ్ చేశారు.అప్పుడు ఎవరితో సెల్ఫీ తీసుకుంటారో చూద్దామని సెటైర్ వేశారు. ఈ సవాల్‌ను స్వీకరించే దమ్ము చంద్రబాబుకు ఉందా? అని వ్యాఖ్యానించారు.'మెగా సర్వే చేయటానికి దమ్ము ఉండాలి. సీఎం జగన్‌కు దమ్ముంది. తన పాలనపై నమ్మకం ఉంది. అందుకే ఏడు లక్షల మంది సర్వేలో పాల్గొంటున్నారు. ప్రజలంతా మాకు మద్దతు తెలుపుతున్నారు. వాలంటీర్లంతా జగన్ సైనికుల్లాగా పని చేస్తున్నారు. ఆయన మీద నమ్మకంతో అన్ని వర్గాల వారు ఉన్నారు. గతంలో ఏ ఆఫీసు చుట్టూ తిరిగినా పని జరగలేదని జనం చెప్తున్నారు. ఇప్పుడు జగన్ పాలనలో ఇంట్లో నుంచి బయటకు రాకుండానే వాలంటీర్లు చేసి పెడుతున్నారని చెప్తున్నారు. అందుకే జగన్ సైన్యం అంటే ప్రజలకు అంత ప్రేమ.జగన్ స్టిక్కర్ల మీద చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారు. టీడీపీ, జనసేన వాళ్లు దొంగతనంగా వెళ్లి పోటీగా స్టిక్కర్లు అంటిస్తున్నారు. ఒక పది ఇళ్లకు ఇలా చేసి తమ ఎల్లో మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. టిట్కో ఇళ్ల దగ్గర చంద్రబాబు సెల్ఫీలు తీసుకుంటున్నారు. అది సెల్ఫీ కాదు, సెల్ఫ్ గోల్. మా నగరిలో లేదా మీ కుప్పంలో ఏ ఇంటికి ఎంత లబ్ధి చేకూరిందో చూద్దామా? ఇదే నా సవాల్. ఈ సవాల్ తీసుకుంటావా చంద్రబాబూ? రాజకీయాల్లో వంద శాతం సంతృప్తి చేయగలమా? అనే డౌట్ ఉండేది. కానీ జగన్ పాలనలో చేసి చూపించారు.

# భారాస దెబ్బకు ఉక్కు ప్రైవేటీకరణ నిలిచిపోయిందనేది అవాస్తవం: బొత్స

శ్రీకాకుళం: విశాఖ విమానాశ్రయంలో వైఎస్ జగన్‌పై జరిగిన దాడి వాస్తవమని.. ఆ దాడిని స్వయంగా ఆయనే చేయించుకున్నారనే భావన కల్పిస్తున్నారని మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు.ఈ కేసుకు సంబంధించి ఎన్ఐఏ రిపోర్టును కొన్ని వార్తా సంస్థలు వక్రీకరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి అలిపిరి వద్ద తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై నక్సల్స్ దాడి చేశారని.. రాజకీయ లబ్ధి కోసం ఆయనే ఆ దాడి చేయించుకున్నారా? అని ప్రశ్నించారు. కోడికత్తితో దాడికి పాల్పడిన శ్రీనివాస్ ఏ ఉద్దేశంతో అలా చేశాడో తెలియాల్సి ఉందన్నారు. జగన్‌పై జరిగిన ఈ దాడి ఘటనపై సమగ్ర విచారణ జరపాలన్నదే వైకాపా డిమాండ్ అని మంత్రి స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్న బొత్స.. ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు."విశాఖ ఉక్కుపై మా విధానం ఒక్కటే. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేది మా నినాదం. ప్రైవేటీకరణకు మా ప్రభుత్వం వ్యతిరేకం. ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపేయాలని పోరాడుతున్నాం. అఖిలపక్ష పార్టీలకు చిత్తశుద్ధి లేదు. అందుకే విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అంశాన్ని దిల్లీకి తీసుకువెళ్లటం లేదు. అఖిలపక్ష పార్టీలపై మాకు నమ్మకం లేదు. భారాస దెబ్బకు ఉక్కు ప్రైవేటీకరణ నిలిచిపోయిందనేది అవాస్తవం. భారాస, జనసేన కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయి.



# సంపాదకీయం

ఆదివారం 16-04-2023

## క్రిమినల్ ఫ్రీగా యూపీ

మాఫియా, ఉగ్రవాదులు, నేరస్తులకు అడ్డాగా ఉత్తర్ ప్రదేశ్ కొన్ని ఏళ్లపాటు ఉంది. అయితే ప్రస్తుతం ఇది మారుతోంది. గతంలో సమాజ్ వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ వాదీ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు గ్యాంగ్ స్టర్లు రాజకీయ నాయకులుగా చలామణి అయ్యారు. తాజాగా నేరసామ్రాజ్యంలో వినిపిస్తున్న అతిక్ అహ్మద్ కూడా గతంలో ఐదుసార్లు సమాజ్ వాదీ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా గెలిచాడు. అయితే యోగి ఆదిత్యనాథ్ సీఎంగా బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వరసగా యూపీ పోలీసులు మాఫియా, గ్యాంగ్ స్టర్లను లేపేస్తున్నారు. క్రైమ్ ఫ్రీ యూపీగా పోలీసులు పనిచేస్తున్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు పోలీస్ ఎన్ కౌంటర్లలో 183 మంది నేరస్తులు మరణించారు. తాజాగా ఈ రోజు గ్యాంగ్ స్టర్ అతిక్ అహ్మద్ కొడుకు అసద్ అహ్మద్ ను పారిపోతున్న సమయంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఎస్టీఎఫ్ టీం మట్టుబెట్టింది.మాఫియాను మట్టి కరిపిస్తున్న యోగి..”ఈ మాఫియాను మట్టి కరిపిస్తా”. ఈ ఏడాది ఫిబ్రవరిలో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ మాఫియా డాన్‌లకు ఈ వార్నింగ్ ఇచ్చారు. అలా వార్నింగ్ ఇచ్చిన 50 రోజుల్లోనే మూడు ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25న ఉమేష్ పాల్ హత్య జరిగింది. ఆ తరవాత రెండ్రోజులకే ఈ హత్యతో సంబంధం ఉన్న అర్బాజ్‌ను ఎన్‌కౌంటర్ చేశారు. ఈ క్రమంలోనే ఏప్రిల్ 13న అసద్, గులాంను కూడా కాల్చి పారేశారు. మాఫియాపై జీరో టాలరెన్స్ విధానం అనుసరిస్తోంది యోగి సర్కార్. బెదిరింపులు, హత్యలు లాంటివి చేస్తే కాల్చి పారేస్తాం అని గన్‌తోనే సమాధానమిస్తున్నారు పోలీసులు. ఇప్పటి వరకూ దాదాపు 183 మందిని ఎన్‌కౌంటర్ చేశారు యూపీ పోలీసులు. 2020 నుంచి మాఫియాపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తోంది యోగీ ప్రభుత్వం. 2020లో జులై 10వ తేదీన గ్యాంగ్‌స్టర్ వికాస్ దూబేను కాన్పూర్‌లో ఎన్‌కౌంటర్ చేశారు పోలీసులు. పోలీస్ వాహనంలో తీసుకెళ్తుండగా దూబే తప్పించుకోడానికి ప్రయత్నించాడు. ఈ క్రమంలోనే తప్పనిసరి పరిస్థితుల్లో కాల్పులు జరపాల్సి వచ్చిందని పోలీసులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో దూబే మృతి చెందాడు. 2020లోనే జులై 25వ తేదీన గ్యాంగ్‌స్టర్ టింకు కపాలాను యూపీ పోలీసులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ జాయింట్ ఆపరేషన్ నిర్వహించి ఎన్‌కౌంటర్ చేశారు. 2021లో అక్టోబర్ 18న బంగ్లాదేశ్ గ్యాంగ్‌స్టర్ హమ్‌జాను యూపీ పోలీసులు లఖ్‌నవూలో ఎన్‌కౌంటర్ చేశారు. సిద్ధ్‌పూర పోలీస్ స్టేషన్‌లో ఓ కానిస్టేబుల్‌ని హత్య చేయడంతో పాటు ఓ పోలీస్‌ను గాయపరిచాడు గ్యాంగ్‌స్టర్ మోతి సింగ్. సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు 2021 ఫిబ్రవరి 21న యూపీ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. ఇదే ఏడాది మార్చి 21న ఓ క్రిమినల్‌ని వారణాసిలో కాల్చి పారేశారు. .2022 సెప్టెంబర్ 30న గ్యాంగ్‌స్టర్ వినోద్ కుమార్ సింగ్‌ని కూడా ఇలాగే ఎన్‌కౌంటర్ చేశారు. ఇక లేటెస్ట్‌గా అసద్ అహ్మద్, గులాంను ఎన్‌కౌంటర్ చేశారు. పోలీసులు చెబుతున్న వివరాల ప్రకారం...యోగి ఆదిత్యనాథ్ సీఎంగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి గ్యాంగ్‌స్టర్‌ల ఎన్‌కౌంటర్‌లు పెరిగాయి. ఈ ఆరేళ్లలో 183 మంది క్రిమినల్స్ ఆట కట్టించారు. 10,713 ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లలో చనిపోయిన వాళ్లంతా బడా క్రిమినల్సే. 13 రోజులకో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. 23,069 మంది అరెస్ట్ అయ్యారు. 2017 మార్చి 20 నుంచి 2023 మార్చి 6 మధ్య కాలంలో ఈ ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. వీటిలో 15 మంది పోలీసులు కూడా ప్రాణాలు కోల్పోయారు. 2017లో 28 మంది, 2018లో 41 మంది, 2019లో 34 మంది, 2020లో 26 మంది, 2021లో 26 మంది క్రిమినల్స్ పోలీసుల చేతుల్లో ప్రాణాలొదిలారు. ఇకపైనా ఇదే దూకుడుతో ఉండాలని పోలీసులకు చెప్పారు యోగి ఆదిత్యనాథ్. ఆ మధ్య ఇండియా టుడే సర్వేలో దేశంలోనే ది బెస్ట్ సీఎంగా రికార్డుకెక్కారు యోగి ఆదిత్యనాథ్. పని తీరులో ప్రజల ప్రశంసలు అందుకుంటున్న ముఖ్యమంత్రిగానూ నిలిచారు. ఇప్పుడు యూపీలో క్రైమ్ రేట్ తగ్గిస్తా మరింత పాపులారిటీ సంపాదించుకుంటున్నారు.

# స్టీల్ ప్లాంట్ చుట్టూ రాజకీయాలు




విశాఖపట్టణం, ఏప్రిల్ 15, తెలుగు రాష్ట్రాల రాజకీయం మొత్తం ఇప్పుడు విశాఖ ఉక్కు చుట్టూనే తిరుగుతోంది. నేతల మాటలు తూటాల్లా పేలుతున్నాయి. ఏపీలో అధికార పక్షం వర్సెస్ తెలంగాణ పాలకపక్షం అన్నట్లు తయారైంది వ్యవహారం. క్రెడిట్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు పోటీలు పడుతున్నాయట పార్టీలు.స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ తప్పదన్న అంచనాల మధ్య అనూహ్యంగా బీఆర్ఎస్ ఎంట్రీ ఇచ్చింది. ఆర్ఐఎన్ఎల్ కోసం సింగరేణి సంస్థ బిడ్ వేయబోతున్నట్టు ప్రకటించి కాక రేపారు కేసీఆర్. పార్టీలు, ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంట్ కొనుగోలుకు ఆసక్తి చూపకూడదు గనుక సింగరేణిని రంగంలోకి దించింది తెలంగాణ సర్కార్. అక్కడ మొదలైన క్రెడిట్ గేమ్ ఒక రేంజ్‌కు చేరింది. స్టీల్ ప్లాంట్ కోసం సింగరేణిసిద్ధమన్న ప్రకటన వచ్చిన మరుసటిరోజే? కేంద్రమంత్రి ఫగ్గన్‌సింగ్ కులస్తే విశాఖ వచ్చారు. ప్రైవేటీకరణ విషయంలో కాస్త వెనక్కు తగ్గుతున్నట్లు సంకేతాలు ఇచ్చారు. ఆ విషయంలో ప్రస్తుతం ఉన్న పొజిషన్‌కంటే ముందుకు వెళ్లడం లేదన్నారాయన. ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో పనిచేయించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఆయన అలా చెప్పారో లేదో? వెంటనే రంగంలోకి దిగింది బీఆర్ఎస్. కేసీఆర్ దెబ్బ అంటే.. అలా ఉంటుందని, తమ దెబ్బకు కేంద్రమే దిగివచ్చిందని అన్నారు కేటీఆర్. కేసీఆర్ ఒక్క మాట మాట్లాడితే? ఎవ్వరైనా దిగి రావాల్సిందేనని అన్నారు. ఏపీలోని అధికార పార్టీకి గాని, ప్రతిపక్షానికి గాని, బీజేపీనిఎదిరించే దమ్ము లేదని, తాము ఆ పని చేస్తున్నామన్నది కేటీఆర్ మాటల సారాంశం అట.కేటీఆర్ మాటలు ఆంధ్రప్రదేశ్‌లోని అధికార పార్టీ వైసీపీకి ఎక్కడో తగిలాయట. వెంటనే ఆయనకు కౌంటర్ ఇచ్చేశారు వైసీపీ నేత పేర్ని నాని. బీఆర్ ఎస్ మాటలు ఉట్టికి ఎగరలేనమ్మ ఆకాశానికి ఎగిరినట్టు అన్న సామెతను గుర్తు చేస్తున్నాయని విమర్శించారు పేర్ని. విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రం వీళ్లను చూసి వెనక్కి తగ్గిందా? అంటూ సెటైరికల్‌గా అన్నారాయన. అదే టైంలో? మేమేం తక్కువ తిన్నామా అన్నట్టు ముందుకు వచ్చారు ఏపీ బీజేపీ నేతలు. మీరు చెప్పేదంతా తూచ్?. అసలు మీకందరికీ ఏం తెలుసు? చేసిందంతా మేమైతే అంటూ స్వరం సర్దుకున్నారు బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిలబెట్టేందుకు మేం కృషిచేస్తే? బీఆర్ఎస్ డబ్బా కొట్టుకుంటోందన్నది ఆయన వెర్షన్.విశాఖ ఉక్కు మీద ఎవరి ఆట వాళ్ళు ఆడేస్తుంటే?మేమేం తక్కువ తిన్నామా అంటూ లైనప్ అయ్యారు జనసేన నాయకులు. అంతా మేమే చేశాం. అదంతా మావల్లే జరిగింది. క్రెడిట్ మొత్తం మాకే దక్కాలంటూ ట్వీట్స్ చేశారు జనసేన లీడర్స్. ఇదిగో ప్రూఫ్ అంటూ గతంలో పవన్‌కల్యాణ్ ప్రధాన మంత్రికి ఇచ్చిన వినతి పత్రం తాలూకు ఫోటోలను కూడా జత చేశారు. అప్పుడే అంతా జరిగిపోయిందన్నట్టుగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపిన ఘనత మాదే? కేంద్ర ఉక్కు శాఖ మంత్రి చేసిన ప్రకటనే అందుకు సాక్ష్యం అంటూ తెగ ట్వీటేశారు.ఇలా?. ఎవరికి వారు క్రెడిట్ గేమ్ ఆడుతున్నారు గానీ?. అసలు ట్విస్ట్ వేరే ఉంది. కేంద్ర మంత్రి కులస్తేను కలిసిన కార్మిక సంఘ నాయకులు ప్రైవేటీకరణ ఉండబోదని ఒక ప్రకటన చేయమంటే? అప్పుడు చల్లగా విషయం చెప్పారాయన. ప్రైవేట్ పరం చేయబోమన్న మాట చెప్పడానికి నేనెవర్ని? ఓ మేటర్ బహుత్ బడా హై. అందుకు నా స్థాయి చాలదని చెప్పారట కేంద్ర మంత్రి. ఆయన అలా చెప్పి 24 గంటలు గడవక ముందే కేంద్ర పెట్టుబడుల ఉపసంహరణ శాఖ అధికారికంగా ప్రకటన ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లో డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియను ఆపే ప్రసక్తే లేదన్నది దాని సారాంశం. అంటే? ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియ లైవ్‌లో ఉన్నట్టా? ఆగిపోయినట్టా? చెప్పాల్సింది క్రెడిట్ గేమ్ ఆడుతున్న పార్టీల నాయకులే. కేంద్రం ప్రకటన మీద సదరు నాయకులంతా ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.

# ఎన్ ఐ ఏ బైపాస్ చేస్తారా

విజయవాడ, ఏప్రిల్ 15, కోడి కత్తికేసులో మరింత దర్యాప్తు అవసరమని అభ్యర్థిస్తూ ముఖ్యమంత్రి జగన్ దాఖలు చేసిన పిటిషన్ పై ఎన్ఐఏ కోర్టులో కౌంటర్లు దాఖలు అయ్యాయి. ఎన్ఐఏ తరఫున, నిందితుడు శ్రీనివాస రావు తరఫున కౌంటర్లు దాఖలయ్యాయి. ఈ కౌంటర్లపై తమ వాదనలు వినిపించేందుకు సమయం కావాలని సీఎం జగన్ తరఫు న్యాయవాది ఇంకొల్లు వెంకటేశ్వర్లు కోరారు. ఇందుకు అంగీకరించిన ధర్మాసనం కోడి కత్తి కేసు విచారణను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేసింది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి కోడి కత్తి కేసు విచారణపై ఆసక్తి లేదని, కోర్టుకు రాకుండా తప్పించుకునేందుకే మరింత సమయం కావాలని, మరింత దర్యాప్తు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేస్తున్నారని నిందితుడు శ్రీనివాసరావు తరఫు న్యాయవాది తన కౌంటర్ లో పేర్కొన్నారు. కోర్టుకు కేవలం 20 కిలోమీటర్ల దూరంలోనే జగన్ ఉంటున్నా.. న్యాయస్థానానికి రావడానికి ఇష్టపడటం లేదని, చట్టంపై ఆయకు ఉన్న గౌరవాన్ని ఇది సూచిస్తుందని కౌంటర్ లో పేర్కొన్నారు. ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేసి, అభియోగపత్రం కూడా దాఖలు చేసిందని తెలిపారు. సాక్షుల విచారణ ప్రారంభమైందని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూడా కొత్త అంశాలు వెలుగులోకి వచ్చాయని కానీ, కేసును మరింత దర్యాప్తు చేయాలని గానీ కోర్టు దృష్టికి తీసుకురాలేదని గుర్తు చేశారు. మొదటి సాక్షి అయిన విశాఖపట్నం విమానాశ్రయం అసిస్టెంట్ కమాండెంట్ దినేష్ కుమార్ విచారణ సందర్భంగా కూడా కొత్త విషయాలు బయటకు రాలేదని కౌంటర్ లో తెలిపారు. అలాంటప్పుడు ఇప్పటికే పూర్తి అయిపోయిన దర్యాప్తును పక్కన పెట్టాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కొత్త అంశాలు వెలుగులోనికి రానప్పుడు మరింత దర్యాప్తు చేయాలని కోరడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని తెలిపారు. ఇలాంటి అభ్యర్థని నేర విచారణ ప్రక్రియను అగౌరవ పరచడమేనని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. మరింత దర్యాప్తు చేయించాలని ముఖ్యమంత్రి కొత్త సిద్ధాంతంతో అఫిడవిట్ దాఖలు చేశారని వెల్లడించారు. సాక్షిగా కోర్టుకు హాజరు కావాల్సిన వ్యక్తికి(సీఎం)కు ఇప్పటికే సమన్లు జారీ అయ్యాయని తెలిపారు. జగన్ చట్టాన్ని గౌరవించాలని పేర్కొన్నారు. కానీ ఆయన దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. సహేతుకం కాని కారణాలతో అఫిడవిట్ దాఖలు చేశారని అన్నారు. అలాగే ఈ అఫిడవిట్ లో విచారణలో బయటకు రాని కొత్త విషయాలను పేర్కొనలేదని తెలిపారు. నేరుగా సీఎం అఫిడవిట్ దాఖలు చేయడం ద్వారా పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఎన్ఐఏ ను బైపాస్ చేశారని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాక్ష్యం నమోదు చేయాలని పిటిషన్ లో అభ్యర్థించడం ద్వారా.. కోర్టులో విచారణ సాగడం ఇష్టం లేనట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. కోర్టు ముందు హాజరు కాకుండా తప్పించుకోవడానికే ఈ పిటిషన్ వేసినట్లు పిటిషన్ లో పేర్కొన్నారు. కోర్టుకు కేవలం 20 కిలోమీటర్ల దూరంలోనే సీఎం ఉంటారని, అయినా ఆయన కోర్టుకు రావడానికి ఇష్టపడటం లేదని అన్నారు.

# వారాహి రోడ్డుపైకి ఎప్పుడు



విజయవాడ, ఏప్రిల్ 15, వారాహి... పవన్ కల్యాణ్ ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధం చేసుకున్న ప్రచార రథం. వారాహి పరిచయం సమయం నుంచి వైసీపీ నేతల నుంచి విమర్శలు మొదలయ్యాయి. తాను వారాహి తోనే ప్రజల మధ్యకు వస్తానని పవన్ ప్రకటించారు. ఎవరైనా అడ్డుకొని చూడండి..అప్పుడు చూస్తారంటూ హెచ్చరించారు. గత ఏడాది దసరా నుంచి వారాహితో తిరుపతి నుంచి యాత్ర ప్రారంభం అవుతుందని కొందరు జనసేన నేతలు చెప్పారు. కానీ, ఇప్పటికీ వారాహి యాత్ర ఎప్పుడనేది స్పష్టత రావటం లేదు. అటు వైసీపీ..టీడీపీ ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ..జనసేనలో మాత్రం ఆ సందడి కనిపించటం లేదు. పవన్ కల్యాణ్ కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు చేయించారు. ఆ తరువాత విజయవాడ ఇంద్రకీలాద్రి దేవాలయంలోనూ పూజలు చేసారు. మరో పది నెలల్లో ఎన్నికలు వస్తుండటంతో పవన్ ఇక వారాహి యాత్ర ప్రారంభిస్తారని పార్టీ నేతలు భావించారు. పార్టీ ఆవిర్భావ సభ నుంచి ఇక పూర్తిగా పార్టీ పైనే ఫోకస్ చేస్తారని పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. పవన్ సైతం తాను విజయవాడ పశ్చిమం నుంచి నియోజకవర్గాల సమీక్షలు ప్రారంభించి.. క్షేత్ర స్థాయి నుంచి పార్టీ బలోపేతం దిశగా నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించారు. కానీ, పార్టీ ఆవిర్భావ సభ జరిగి నెల పూర్తయింది. ఆ సభ తరువాత ఇప్పటి వరకు పార్టీ పరంగా ఒక్క కార్యక్రమం నిర్వహించ లేదు.ఢిల్లీ పర్యటనకు వెళ్లిన పవన్ బీజేపీ జాతీయాధ్యక్షుడు నడ్డా, రాష్ట్ర ఇంఛార్జ్ మురళీ ధరన్ తో సమావేశమయ్యారు. ఆ చర్చల్లో కీలక అంశాలు ప్రస్తావన కు వచ్చాయని చెప్పుకొచ్చారు. అయితే, బీజేపీ – జనసేన తో టీడీపీని కూడా కలుపుకుని 2014 పొత్తులను రిపీట్ చేయాలని పవన్ కోరినట్లుగా వార్తలు వచ్చాయి. పార్టీ నేత నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యలు సైతం ఇదే అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఇటు రాష్ట్రంలో వైసీపీ – టీడీపీ ఎన్నికల దిశగా కార్యాచరణ వేగవంతం చేసాయి. పార్టీ అభ్యర్దులను సైతం ఖరారు చేస్తున్నాయి. వైసీపీ ఎమ్మెల్యేల గడప గడపకు వెళ్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లా యాత్రలు.. లోకేష్ పాద యాత్రలు కొనసాగిస్తున్నారు. కానీ, జనసే నుంచి మాత్రం ఎటువంటి కార్యాచరణ లేదు. ఎన్నికల దిశగా ఎటువంటి కసరత్తు ప్రారంభమైనట్లు కనిపించటం లేదు 151 స్టిక్కర్లు అంటిస్తారు: పవన్ కల్యాణ్ పవన్ తేల్చేదెన్నడు: పవన్ వారాహి యాత్ర పైన పార్టీ నేతల్లోనూ స్పష్టత లేదు. లోకేష్ పాద యాత్ర రాయలసీమలో పూర్తయ్యే వరకూ పవన్ యాత్ర ప్రారంభం కాదనే అభిప్రాయం పొలిటికల్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. పవన్ ప్రస్తుతం సినిమాల్లో బిజీగా ఉన్నా..రాజకీయంగానూ పార్టీకి సమయం కేటాయించాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇటు బీజేపీ..అటు టీడీపీతో పొత్తు పైన జనసేన అధికారికంగా తేల్చటం లేదు. ఈ పొత్తులపైన క్లారిటీ వచ్చిన తరువాతనే పవన్ వారాహి యాత్ర ఉంటుందనే వాదన వినిపిస్తోంది. ఈ సారి ఎన్నికల్లో జనసేన బలిపశువు కాదలుచుకోలేదంటూ చెప్పిన పవన్.. ఎన్నికలకు అన్ని పార్టీలు సిద్ధం అవుతున్నా..ఇంకా తాత్సారం చేస్తున్నారు. టీడీపీతో చర్చలు వార్తలు వస్తున్న పార్టీ నేతలు ఖండిస్తున్నారు. దీంతో, పార్టీలోనూ పవన్ స్పష్టమైన నిర్ణయం కోసం నిరీక్షణ పెరుగుతోంది.

## టైరు పేలి బస్సు దగ్ధం? ప్రయాణికులు సురక్షితం

అనంతపురం అనంతపురం జిల్లా సింగనమల మండల పరిధిలో అనంతపురం –తాడిపత్రి ప్రధాన రహదారి పై వెళుతున్న ప్రవేటు ట్రావెల్స్ బస్సు టైరు పేలిపోయింది. టైరు పేలడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఘటనలో బస్సు పూర్తిగా కాలిపోయింది. బస్సు బెంగళూరు నుండి బనగానపల్లె కి వెళ్తుండగా ఘటన జరిగింది. డ్రైవర్ అప్రమత్త తో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. శనివారం తెల్లవారు జామున 4గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సులో వున్న దాదాపు 29 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు....

# ఏపీలో కొత్త జోనల్ వ్యవస్థ

విజయవాడ, ఏప్రిల్ 15, ఆంధ్రప్రదేశలో కొత్తగా జోనల్ అంశం తెరపైకి వచ్చింది. ఏపీలో గత ఏడాది జిల్లాల పునర్విభజన చేయడంతో జోనల్ వ్యవహారం తెరపైకి వచ్చింది. కొత్త జోన్లు, స్థానికత అంశంపై సమావేశం నిర్వహించినట్లు మంత్రి బొత్స సత్య నారాయణ తెలిపారు. జోనల్ విధానంపై ముసాయిదా తయారు చేశామని, త్వరలోనే ఉద్యోగులతో చర్చించి ప్రతిపాదనలను క్యాబినెట్‌లో పెడతామన్నారు. జిల్లాల పునర్విభజన నేపథ్యంలో 1975 రాష్ట్రపతి ఉత్తర్వులకు సవరణ చేయాల్సిన అవసరం ఏర్పడింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన అనంతరం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో జోనల్ వ్యవస్థ,స్థానికత అంశాల్లో చేపట్టాల్సిన మార్పులకు సంబంధించి 1975 రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ అంశాలపై మంత్రుల బృందం (జిఓయం) ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించిందిరాష్ట్ర విభజన నేపథ్యంలో పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన దృష్ట్యా పాత జోనల్ విధానంలో మార్పులు,స్థానికత తదితర అంశాలపై మంత్రుల బృందం ప్రాథమికంగా చర్చించింది. ఈ ఆంశంపై మరిన్ని సమావేశాలు నిర్వహించి విస్తృత స్థాయిలో వివిధ ఉద్యోగ సంఘాలు,ఇతర వర్గాలతో చర్చించి వారి సూచనలు,సలహాలను తీసుకుని దీనిపై ఒక ముసాయిదాను రూపొందించి ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకోవాల్సి ఉంది.పూర్తిస్థాయిలో కసరత్తు చేసిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంతో కేంద్రానికి సిఫార్సులను పంపి తద్వారా రాష్ట్రపతి ఉత్తర్వులు పొందాల్సి ఉంది. ఈఅంశపై తొలి సమావేశం కావడంతో మంత్రుల బృందం ప్రాథమికంగా వివిధ అంశాలపై చర్చించారు. సమీప రాష్ట్రాల్లో జోనల్ వ్యవస్థ, స్థానికత అంశాలు ఏవిధంగా అమలవుతున్నారనే విషయంలో అధికారులను మంత్రుల బృందం వివరాలు అడిగి తెలుసుకుంది.రాష్ట్ర సర్వీసెస్ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం ఉన్న జోనల్ వ్యవస్థ,స్థానికత అంశాలపైన వివరించారు. 1975 రాష్ట్రపతి ఉత్తర్వులకు సంబంధించిన ముఖ్య అంశాలను వివరించారు. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత నియామకాల్లో చేపట్టాల్సిన మార్పులపై ప్రాథమిక చర్చలు నిర్వహించారు.

# బాబాయ్- అబ్బాయ్... మధ్య దోబూచులాట

శ్రీకాకుళం, ఏప్రిల్ 15, ఏపీలో ఎన్నికలకు వైసీపీ – టీడీపీ కొత్త వ్యూహాలతో సిద్ధం అవుతున్నాయి. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనేది టీడీపీ అధినేత చంద్రబాబు వ్యూహం. జనసేన – టీడీపీ పొత్తు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో జిల్లాల వారీగా సీనియర్లు.. సీట్ల కేటాయింపు విషయంలోనూ చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఈ సారి ఉత్తరాంధ్ర ఎన్నికల్లో కీలకంగా మారనుంది. అక్కడ కొందరు సీనయర్లకు పోటీ చేసే స్థానాల పైన చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. ఇక..శ్రీకాకుళం జిల్లాలో కింజరపు కుటుంబంలో సీటు..భవిష్యత్ రాజకీయం పైన ఆసక్తి కర చర్చ సాగుతోంది. ఉత్తరాంధ్రలో 2019 ఎన్నికల్లో విశాఖలో నాలుగు సీటు, శ్రీకాకుళంలో రెండు సీట్లు మాత్రమే టీడీపీ గెలుచుకుంది. విజయనగరం జిల్లా వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈ సారి ఎన్నికల్లో విజయనగరం నుంచి తిరిగి సీనియర్ నేత అశోక్ గజపతి రాజును బరిలో దింపాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలుస్తోంది.తన కుమార్తెను పోటీ చేయించాలని అశోక్ గజపతి రాజు భావించినా.. కీలకమైన ఎన్నికలు కావటంతో ఆయన్నే బరిలోకి దిగాలని చంద్రబాబు స్పష్టం చేసారు. ఇదే సమయంలో విజయనగరం ఎంపీగా టీడీపీ ఏపీ మాజీ అధ్యక్షుడు కళా వెంకట్రావును రంగంలోకి దింపాలని డిసైడ్ అయ్యారని ప్రచారం సాగుతోంది. దీని పైన పార్టీ ముఖ్య నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ... కళా వెంకటరావు నియోజకవర్గం ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో కలిశెట్టి అప్పలనాయుడుకు సీటు ఖాయమని తెలుస్తోంది. పార్టీ నేతలు సైతం ఆయన పేరు వైపే మొగ్గు చూపించారని చెబుతున్నారు. దీంతో, ఆయన్ను అసెంబ్లీకి పంపి..కళా వెంకటరావును లోక్ సభ బరిలో నిలబట్టేలా నిర్ణయం ఫైనల్ కానుందని సమాచారం. ఇక, శ్రీకాకుళం ఎంపీగా ఉన్న కింజరపు రామ్మోహన్ నాయుడు ఈ సారి అసెంబ్లీ కి పోటీ చేయింలని భావిస్తున్నారు. నర్సీపట్నం ఎంఎల్ఏగా పోటీచేసేందుకు రామ్మోహన్ నాయుడు ఇప్పటికే రెడీ అయిపోయారు. నియోజకవర్గం పైన ప్రత్యేకంగా ఫోకస్ చేసారు. శ్రీకాకుళం లోక్ సభ స్థానం వచ్చే ఎన్నికల్లో జనసేనకు కేటాయిస్తారని టీడీపీ ముఖ్య నేతల్లో చర్చ సాగుతోంది. ఫలితంగా రామ్మోహన్ నాయుడు అసెంబ్లీ బరిలో దిగనున్నారు. ఇదే సమయంలో రామ్మోహన్ నాయుడు బాబాయ్ అచ్చెన్నాయుడు అదే జిల్లా నుంచి అసెంబ్లీకి పోటీ చేయనున్నారు. ఇదే కుటుంబం నుంచి రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యేగా భవానీ ఉన్నారు. ముగ్గురు అసెంబ్లీకి పోటీ చేయటం ద్వారా పార్టీలోని ఇతర కుటుంబాల నుంచి ఒత్తిడి పెరిగే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. దీంతో పాటుగా సీనియర్ గా అచ్చెన్నాయుడు.. సబ్జెక్ట్ పరంగా మంచి వాయిస్ ఉన్న నేతగా రామ్మోహన్ నాయుడు ఒకే జిల్లా నుంచి ఎమ్మెల్యేలుగా ఉంటే.. రేపు పార్టీ అధికారంలోకి వస్తే ఎవరికి మంత్రి పదవి ఇవ్వాలనేది సమస్యగా మారుతుందనే అభిప్రాయాలు ఉన్నాయి. దీంతో, ఇద్దరిలో చంద్రబాబు ఎవరిని ఎక్కడి నుంచి పోటీకి దింపుతారు..ఇద్దరి విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారేది పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

## క్లాస్ రూమ్లోకి వెళ్లి డోర్ లాక్ చేసుకున్న యువతి...

### అబార్షన్ కారణంగా క్లాస్ రూమ్ లోనే దుర్మరణం

నెల్లూరు నెల్లూరులో షాకింగ్ ఇన్సిడెంట్ వెలుగుచూసింది. ఓ ప్రైవేటు కాలేజ్లో బీటెక్ చదువుతున్న అమ్మాయి అబార్షన్ కారణంగా క్లాస్ రూమ్లోనే దుర్మరణం చెందింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం.. మర్రిపాడు మండలానికి చెందిన యువతి (19) నెల్లూరులో బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈ నెల 11న క్లాస్ మేట్స్ అంతా బయట ఉండగా.. ఆమె తరగతి గదిలోకి వెళ్లి డోర్ లాక్ చేసింది. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో.. కంగారుతో ఫ్రెండ్స్ తలుపులు బద్దలుకొట్టి చూడగా క్లాస్ రూమ్లో తీవ్ర రక్తస్రావంతో యువతి అపస్మారక స్థితిలో పడి ఉండగా.. పక్కనే 6 నెలల పిండం ఉంది.అక్కడి స్టూడెంట్స్ వెనువెంటనే తల్లిని, పిండాన్ని ఓ హాస్పిటల్కు తరలించారు. అప్పటికే తల్లి మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న నెల్లూరు రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. యువతి తండ్రి కంప్లైంట్ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. క్లాస్ రూమ్లోనే అబార్షన్ అయ్యిందా? లేదా యూట్యూబ్ వీడియో ద్వారా తనకు తానే అబార్షన్ చేసుకుందా? అనే దానిపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. యువతి సెల్ఫోను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. అందులోని డేటా ఆధారంగా అనంతసాగరానికి చెందిన కారు డ్రైవరుతో సన్నిహితంగా మెలిగినట్లు గుర్తించారు. దీనిపై లోతైన దర్యాప్తు చేయనున్నట్లు చెప్పారు.

# నారాయణస్వామికి ఇంటిపోరు

తిరుపతి, ఏప్రిల్ 15, నారాయణస్వామి మూడు సార్లు ఎమ్మెల్యేగా పని చేసినా ఎలాంటి ఇబ్బందులు పడలేదు. డిప్యూటీ సీఎం అయ్యాక రాష్ట్రంలో ఏ మంత్రి అనుభవించని ఇబ్బందులు అనుభవిస్తున్నారనే పుకార్లు వినిపిస్తున్నాయి. సమస్యలు కంట్రోల్ అవ్వకపోగా, రోజూరోజుకు పెరుగుతుండటం పెద్ద సమస్యగా మారింది. ఇప్పటి వరకు కింది స్థాయిలో ఉన్న విభేధాలు, నేరుగా ఆయన వరకు వచ్చినట్లు చర్చ జరుగుతోంది. ప్రభుత్వ ఎన్ఆర్ఐ సలహాదారు మహాసముద్రం జ్ఞానేంద్రరెడ్డికి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి మధ్య సర్పంచ్ ఎన్నికల్లో నేపథ్యంలో అంతర్గత విభేదాలు ఏర్పడ్డాయి. ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుల నియామకం విషయంలో బట్టబయలై, ప్రస్తుతం తారాస్థాయికి చేరుకున్నాయని తెలుస్తుంది. ఏకంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మరీ నారాయణస్వామిని తిట్టే దశకు చేరుకున్నాయి.డిప్యూటీ సిఎం మీద ఉండే వ్యతిరేకత కాస్తా వైసీపీ నేతలు ఇప్పుడు అధినేతపై కోపం పెరిగేలా చేస్తున్నాయని వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి ఓటమికి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఏకపక్ష నిర్ణయాలేనని వ్యతిరేక వర్గం ఆరోపిస్తోంది. నారాయణ స్వామి, ఆయన వర్గం పోలీసులు, అధికారులను అడ్డం పెట్టుకుని సొంత పార్టీ నేతలపైనే కేసులు పెట్టిస్తున్నారంటూ ఫైరవుతున్నారు. ఈ గ్రూపులు ఒకవైపు వేడి ఎక్కిస్తుంటే, మరోవైపు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నారాయణ స్వామికి నిరసనల సెగ ఎక్కువైంది. ఎక్కడికి వెళ్లినా అదే సీన్ రిపీట్ అవుతోందట. సమస్యలు పరిష్కరించ లేదని స్థానిక ప్రజలు ఆయనను నిలదీస్తున్నారు. పెనుమూరు మండలంలోనూ స్థానికులు పలుమార్లు డిప్యూటీ సీఎంను నిలదీశారు. "ఎన్ని కల సమయంలో మాత్రమే కనిపిస్తావ్.. ఏళ్ల తర్వాత ఇప్పుడు వచ్చావు.. మాకు చేసేది ఏం లేదు. ఎందుకు వచ్చావు" అంటూ మోహన్‌రెడ్డి అనే అడ్వకేట్ ప్రశ్నించారు. తర్వాత కలికిరిలోనూ ఇలాంటి అనుభవమే ఎదురైంది. "మీ అనుచరులు నాడు- నేడు పనుల్లో అవినీతి చేసి,

బిల్లులు అధికంగా పెట్టాలని హెచ్ఎంను ఇబ్బంది పెడుతుంటే ఎందుకు సపోర్టు చేస్తున్నారు" అంటూ గ్రామస్థులు నిలదీశారట. తాజాగా కార్వేటినగరం బీసీ కాలనీలో ఓ నిరుద్యోగి జాబ్ క్యాలెండర్, డీఎస్సీ నిర్వహణ గురించి గట్టిగా ప్రశ్నించారు. ఇలా డిప్యూటీ సీఎం నారాయణ స్వామి ఎక్కడికెళ్లినా నిరసన సెగ తగులుతూనే ఉంది.ఒకవైపు గ్రూపులు, మరోవైపు గడపగడపకు కార్యక్రమంలో నిరసనల సెగతో మంత్రి తెగ ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు. జిల్లాలో ఇతర వైసీపీ నేతలు సైతం నారాయణ స్వామికి ఇంత కష్టం ఎదురవుతుందని తెలుసుకొని విచారం వ్యక్తం చేస్తున్నారట. ఒకరిని కంట్రోల్ చేయలేక.. మరొకరికి సమాధానం చెప్పలేక నారాయణ స్వామి నలిగిపోతున్నారనే మాటలు జిల్లా వైసీపీలో హాట్ హాట్ టాపిక్‌గా మారింది.

# జగన్ కు సింపతి కోసమే దాడి...

విజయవాడ, ఏప్రిల్ 15, వైసీపీ అధినేత జగన్ పై కోడికత్తి ఘటనలో కుట్రకోణం లేదని ఎన్ఐఏ(జాతీయ దర్యాప్తు సంస్థ) తేల్చిన సంగతి తెలిసిందే. రెస్టారెంట్ యజమాని హర్షవర్ధన్‌కు కూడా ఘటనతో సంబంధం లేదని స్పష్టం చేసింది. కోర్టులో విచారణ ప్రారంభమైనందున ఇంకా దర్యాప్తు అవసరం లేదని ఎన్ఐఏ కోరింది. జగన్ వేసిన పిటిషన్‌ను కొట్టి వేయాలని ఎన్ఐఏ కోరింది. ఈ మేరకు కోడికత్తి కేసులో గురువారం కౌంటర్ దాఖలు చేసింది. అయితే ఎన్ఐఏ వాదనలపై తమకు సమయం కావాలని జగన్ తరపు న్యాయవాదులు కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం... కోడికత్తి కేసు తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది. ఇదే సమయంలో ఈ కేసులోని ప్రధాన నిందితుడు జనిపల్లి శ్రీనివాసరావు చెప్పిన విషయాలను ఎన్ఐఏ రికార్డు చేసింది. చార్జ్ షీట్, కౌంటర్ తో పాటు ఈ–స్టేట్‌మెంట్‌ను ఎన్ఐఏ జతచేసింది. ఇందులో శ్రీనివాసరావు కీలక విషయాలను పేర్కొన్నాడు. తాను మొదటి నుంచి వైఎస్సార్ అభిమానిని అని... జగన్ అధికారంలోకి రావాలని కోరుకున్నానని పేర్కొన్నాడు. ప్రజల్లో సానుభూతి కోసం జగన్‌పై అటాక్ చేశానని తెలిపారు " మీడియా ద్వారా జగన్ పై సానుభూతి పెరుగుతుందని భావించా. ప్రమాదం జరగకుండా కోడికత్తిని 2 సార్లు స్టెరిలైజ్ చేయించా. జగన్‌కు టీ ఇచ్చేందుకు వెళ్లి ఈసారి ఎన్నికల్లో 160 సీట్లతో గెలుస్తారని కూడా ఆయనకు చెప్పాను. నా మాటలకు ఆయన చిరునవ్వు చిందించారు. అటాక్ జరిగిన వెంటనే వైసీపీ వారు నాపై దాడి చేశారు. పోలీసులు నన్ను కాపాడి ఓ గదిలో బంధించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అప్పట్లో ఆంధ్రా పోలీసులు నన్ను భాగా కొట్టారు. ఈ సంఘటన వెనుక ఎవరున్నారని విచారణ చేశారు. నా సొంత ఆలోచనతోనే దాడికి పాల్పడ్డానని చెప్పాను. ఎన్నిసార్లు అడిగినా ఇదే విషయం చెప్పాను. కట్టు కథలు చెప్పాలని పోలీసులు నాపై ఎటువంటి ఒత్తిడి తేలేదు. అందువల్లే జడ్జి దగ్గర నేను పోలీసులపై ఏ ఆరోపణలు చేయలేదు. ఇదే అంశంపై నేను 24 పేజీల పుస్తకం రాశాను. పుస్తకం పూర్తి చేద్దామంటే విశాఖ జైలు సిబ్బంది లాగేసుకున్నారు. ఈ సంఘటన తప్పు అని నాకు తెలుసు. జగన్‌కు అధికారం రావాలనే అభిమానంతో దాడికి పాల్పడ్డాను." అని జనిపల్లి శ్రీనివాసరావు చెప్పినట్లు ఎన్ఐఏ కోర్టులో వేసిన కౌంటర్ పిటిషన్ లో ప్రస్తావించింది. 2018లో విశాఖ విమానాశ్రయంలో అప్పటి విపక్ష నేత, సీఎం జగన్‌పై జనిపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి కోడికత్తితో దాడి చేశాడు. అప్పట్లో జగన్ ఉత్తరాంధ్రలో పాదయాత్ర చేస్తున్నారు. సిబిఐ కేసులకు సంబంధించి ప్రతి శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో కోర్టుకు హాజరుకావ్వాల్సి ఉండేది. అందుకే గురువారం మధ్యాహ్నం కల్లా ఆయన పాదాయత్ర ముగించుకుని విశాఖ ఎయిర్ పోర్టు నుంచి హైదరాబాద్ వెళ్లేవారు. జగన్ విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు వచ్చిన సమయంలో అక్కడి క్యాంటీన్‌లో పనిచేసే శ్రీను అనే వ్యక్తి వీఐపీ లాంజ్‌లోకి వెళ్లి టీ, కాఫీలు అందించే ఉద్దేశంతో కోడికత్తితో దాడికి పాల్పడ్డాడు. అయితే వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకున్నారు. చిన్న గాయంతో జగన్ బయటపడ్డారు.

# నేడు తెలుగు నాటకరంగ దినోత్సవం

తెలుగు నాటకరంగ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 16న నిర్వహిస్తారు. ఆధునిక తెలుగు నాటకరంగంలో తొలి నాటకకర్త, తొలి దర్శకుడు, తొలి ప్రదర్శనకారుడైన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని 2007లో తెలుగు నాటకరంగ దినోత్సవంగా నిర్ణయించడం జరిగింది. నాటక ప్రదర్శనతోపాటు నాటకానికి సంబంధించిన అనేక అంశాలపై సదస్సులు జరగాలని, నాటక కళాకారుల జయంతులను వర్ధంతులను నిర్వహించడం ద్వారా ప్రజల్లో నాటక కళ పట్ల ఉత్సాహం, విలువలు పెరుగుతాయని, వీటన్నింటిని సమతుల్యం చేసేలా ఉండేందుకు నాటకరంగ దినోత్సవాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలుగు నాటక కళాకారులు భావించారు. అయితే, ఏ రోజును నాటకరంగం దినోత్సవంగా చేయాలన్న అంశంపై అనేక చర్చలు జరిగాయి. అనేకమంది అనేక పేర్లూ, తేదీలు సూచించారు.దీనికి 2000వ సంవత్సరంలో బీజం పడింది. 2000వ సంవత్సరంలో కొంతమంది యువనాటక కళకారులతో కలిసి డా. పెద్ది రామారావు ఆధ్వర్యంలో యవనిక త్రైమాసిక నాటకరంగ పత్రిక ప్రారంభమయింది. నాలుగేళ్ళపాటు నడిచిన ఈ పత్రికలో ప్రపంచ, భారతీయ, తెలుగు నాటకరంగాలకు సంబంధించి నాటక ముఖ్యులు, ఔత్సాహికులు రాసిన అనేక వ్యాసాలను యవనిక ప్రచురించడంతోపాటు నాటకరంగ కార్యక్రమాలు, నాటకోత్సవాలను కూడా నిర్వహించింది. నాటకరంగాన్ని మరింత పటిష్టపరచడంకోసం ఇతర దేశాల, రాష్ట్రాల నాటకరంగానికి ఉన్నట్లుగా తెలుగు నాటకరంగానికి కూడా ఒక దినోత్సవం ఉంటే బాగుంటుందని భావించి, "ఏప్రిల్ 16 తెలుగు నాటక దినోత్సవం" శీర్షికతో 2000 ఏప్రిల్–జూన్ ప్రత్యేక యవనిక సంచికను ప్రచురించింది. యవనిక ఆలోచనకు "ఆంధ్రప్రదేశ్ రంగస్థల కళాకారుల ఐక్య వేదిక" సహకారం తోడైంది. తెలుగు నాటక కళాకారులంతా నాటకరంగ దినోత్సవ ఏర్పాటుపై ఏకాభిప్రాయానికి వచ్చారు. 19వ శతాబ్దంలో అనువాద నాటకాలకు అధిక ప్రాధాన్యమున్న సమయంలో ప్రదర్శనలను దృష్టితో ఉంచుకొని కందుకూరి వ్యవహార ధర్మబోధిని అనే నాటకం రాసి, షేక్స్పియర్ రాసిన కామెడీ ఆఫ్ ఎర్రర్స్ అనే అంగ్ల నాటకాన్ని చమత్కార రత్నావళి పేరుతో 1880లో అనువదించి తన విద్యార్థుల చేత ప్రదర్శింపచేశాడు. అంతేకాకుండా తెలుగు నాటకరంగంలో తొలి నాటక సమాజాన్ని కూడా వీరేశలింగమే స్థాపించాడు. ఆధునిక తెలుగు నాటకరంగానికి విశిష్ట సేవలను అందించిన కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని నాటక సంస్థలు 2001 నుండి తెలుగు నాటకరంగ దినోత్సవంగా జరుపాయి. ఈ క్రమంలో డా. కె.వి. రమణాచారి ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళగా, కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినాన్ని తెలుగు నాటకరంగ దినోత్సవంగా ప్రకటిస్తూ 2007 మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. విడుదలచేసింది. 2007, ఏప్రిల్ 16న తొలిసారిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా తెలుగు నాటకరంగ దినోత్సవం జరుపబడింది. వివిధ సంస్థల ఆధ్వర్యంలో తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా అనేక ప్రాంతాల్లో నాటక ప్రదర్శనలు, సదస్సులు, సమావేశాలు నిర్వహిస్తారు. తెలుగు నాటకరంగంలో విశేష కృషి చేసిన నాటక కళాకారులకు సన్మానాలు, సత్కారాలు, పురస్కారాలు, బిరుదులు అందజేస్తారు.

# డామిట్..బిడ్ అడ్డం తిరిగింది...

విశాఖపట్టణం, ఏప్రిల్ 15,ఏపీలో అధికారంలో ఉన్న వైసీపీని పక్కన పెట్టినా, తెలుగు దేశం, జనసేన, ఉభయ కమూనిస్ట్ పార్టీల నాయకులు,ఈ అందరినీ మించి విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికులు, వివిధ ప్రజా సంఘాలు చేసిన ఆందోళనలకు తలొంచని, తలొగ్గని కేంద్ర ప్రభుత్వం పొరుగు రాష్ట్రం తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాలుగు రోజులు సాగించిన 'బిడ్' రాజకీయానికి కేంద్ర ప్రభుత్వం భయపడి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుందని, తెలంగాణ మంత్రులు అనుకుంటే అనుకోవచ్చు. కానీ, అన్నీ తెలిసిన జేడీ లక్ష్మీనారాయణ ఎలా అనుకున్నారు? అనేది చాలా మందికి పజిల్ గా మారింది. అయితే ఆయన బీఆర్ఎస్ లో చేరే ఆలోచనలో ఉండడమే ఇందుకు కారణమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.జేడీ విషయం పక్కన పెట్టి అసలు విషయంలోకి వస్తే నిజానికి కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగన్ సింగ్ కులస్థే తాజా ప్రకటనలో కొత్తదనం ఏదీ లేదు. 2021 జనవరి 27న ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ (సిసిఇఎ) వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఆ తర్వాత కేంద్ర మంత్రివర్గం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది.. అయితే గడచిన రెండేళ్ళలో ప్రేవేటీకరణ సంబందించిన ప్రక్రియ సాగవలసినంత వేగంగా ముందుకు సాగలేదు. అదే విషయాన్ని కేంద్ర మంత్రి కాసింత తీపిగా ప్రైవేటీకరణపై ముందుకెళ్లడం లేదు విభాగాలను బలోపేతం చేస్తాం అంటూ చెప్పుకొచ్చారు. అయితే ఆ మాట మీద కూడా మంత్రి నిలబడలేదు. సాయంత్రం అయ్యేసరికి మాట మార్చారు, తూచ్ ... విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం తన ఒక్కడి చేతుల్లో లేదని చావు కబురు చల్లగా చెప్పారు. నిజానికి కేంద్ర సహాయ మంత్రికి మంత్రివర్గ నిర్ణయాలలో ప్రత్యక్ష ప్రమేయం ఉండదు. అయినా, గురువారం(ఏప్రిల్ 13) విశాఖ పర్యటనకు వచ్చిన ఉక్కు శాఖ సహాయ మంత్రి చేసిన ఒక అనధికార ప్రకటన ఆధారంగా బీఆర్ఎస్ నాయకులు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కేసీఆర్ ఒంటి చేత్తో ఆపేశారని సంబురాలు చేసేసుకున్నారు. చేసుకుంటున్నారు. కోటలు దాటే మాటలూ మాట్లాడుతున్నారు. కానీ వాస్తవంగా బీఆర్ఎస్ సంబరపడాల్సిందేమీ జరగలేదు. కేంద్ర ప్రభుత్వం ఎప్పటిలానే, మరోమారు వంచనా శిల్పాన్ని ప్రదర్శించింది. పూటకో మాట.. రోజుకో ప్రకటనతో ప్రజలను, కార్మికులను ఆంధ్రులను కేంద్ర ప్రభుత్వం మరోమారు అవమానించింది. నిజానికి కేంద్ర మంత్రి ప్రకటన మరింత ఆందోళనకు గురిచేస్తోంది. ప్రైవేటీకరణ విధానం నుంచి కేంద్రం వెనక్కి రాలేదని తాజాగా మరోసారి స్పష్టమైంది.కేంద్ర మంత్రి ఉదయం వైజాగ్ పోర్టు కళావాణిలో జరిగిన రోజ్‌గార్ మేళా కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై ముందుకెళ్లడం లేదు. విభాగాలను బలోపేతం చేస్తాం అంటూ ప్రకటించారు. దీంతో స్టీల్ ప్లాంట్ కార్మికవర్గం, రెండు తెలుగు రాష్ట్రాలోకీ ఈ విషయం సామాజిక మాధ్యమాల ద్వారా వెళ్లింది. కేంద్ర మంత్రి ప్రకటన ఎంతో కొంత ఉపశమనం కలిగించింది అనుకునేలోపే అంతా నా చేతిలో లేదు. కేంద్ర మంత్రి మండలి చేతిలో ఉంది అని సహాయ మంత్రిగారు మాట మార్చారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం, స్టీల్ యూనియన్ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మంత్రి యూ టర్న్ తీసుకున్నారు. ఈ సమావేశంలో విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యనారాయణ కూడా ఉన్నారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు మాట్లాడుతూ.. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రం స్ట్రాటజిక్ సేల్ కింద పెట్టడాన్ని నిలిపివేయాలని, ఇది వరకే ప్లాంట్‌ను అమ్మివేసే దిశగా వేసిన లీగల్ అడ్వైజరీ, ఆస్తుల మదింపు, ట్రాన్జాక్షన్ కమిటీలను రద్దు చేయాలని ప్రతిపాదన చేశారు. ఈ విషయమై మంత్రి జోక్యం చేసుకుంటూ 'అంతా నా చేతిలో ఏమీ లేదు. ఢిల్లీలో నేను మాట్లాడతాను. మీరు చేసిన ప్రతిపాదనలు తెలియజేస్తాను' అంటూ చెప్పుకొచ్చారు. ప్రైవేటీకరణ నుంచి కేంద్రం వెనక్కి వెళుతుందన్న మాట ఉక్కు పరిరక్షణ కమిటీ, స్టీల్‌ప్లాంట్ యాజమాన్యాలతో జరిగిన చర్చల సందర్భంగా మంత్రి వెల్లడించలేదు. దీంతో కార్మిక సంఘాలు పోరాటం కొనసాగుతుందని పేర్కొనాయి.

కానీ ఈలోపే తెలంగాణ మంత్రులు తమ ముఖ్యమంత్రి కేసీఆర్ ని పొగడ్తలతో ముంచెత్తారు. కేసీఆర్ దెబ్బ అంటే అలా ఉంటుందని స్వయంగా మంత్రి కేటీఆర్ జబ్బలు చరుచుకున్నారు. కానీ ఈ చప్పట్లు, సంబురాలు ముగిసే లోగానే కేంద్ర మంత్రి, యూ టర్న్ తీసుకున్నారు. అంటే బీఆర్ఎస్ నేతలు ఒకరితో ఒకరు పోటీ పడి చేసిన తొందరపాటు ప్రకటనలు ఇప్పుడు బీఆర్ఎస్ మెడకే చుట్టుకున్నట్లు అయిందని అంటున్నారు. చిత్రం ఏమిటంటే ఇప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల్లో ఒక వర్గం కేసీఆర్, కేటీఆర్ రాజకీయ ప్రయోజనాలను ఆశించి తీసుకున్నతొందరపాటు నిర్ణయాలు, తొందరపాటు ప్రకటనల కారణంగానే కేంద్ర మంత్రి మధ్యాన్నానికి మాట మార్చారని అంటున్నారు. అలాగే ఇప్పుడు 'బిడ్' విషయంలోనూ బీఆర్ఎస్ సర్కార్ కు తిప్పలు తప్పక పోవచ్చని, అంటున్నారు.

# తవ్వే కొద్ది కిడ్నీ రాకెట్ లో లోతు



విజయవాడ, ఏప్రిల్ 15, : విజయవాడ అక్రమ అవయవ మార్పిడి వ్యవహారం కొన్నాళ్లుగా చాపకింద నీరులా సాగుతున్నట్లు కనిపిస్తోంది. అవయవ మార్పిడి ఉదంతంపై ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు చేపట్టాల్సిన పోలీసులు రాజీ చేసుకోడానికి సహకరించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అక్రమ అవయమ మార్పిడి చట్ట విరుద్ధమని తెలిసినా ఉన్నత స్థాయిలో ఉన్న పోలీస్ అధికారులు స్వయంగా ఈ వ్యవహారంలో పాల్గొన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కమిషనరేట్‌కు చెందిన అధికారి ఒకరు ఈ వ్యవహారంలో పాత్ర పోషించినట్లు ప్రచారం జరుగుతోంది. మార్చి నెలాఖర్లో ఆన్‌లైన్‌లో బాధితుడు విజయవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు సమాచారం వెంటనే ఆస్పత్రి వర్గాలకు చేరిపోయింది. పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడానికి ముందే కిడ్నీ మార్పిడి వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన దళారులు, వైద్యులకు చేరడంతో బాధితుడిని బుజ్జగించి, బెదిరించి లొంగదీసుకోడానికి సహాయ పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి.కిడ్నీ మార్పిడి వ్యవహారంలో నగరంలోని ఆస్పత్రులు అనధికారిక లావాదేవీలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జీవన్ దాన్ ట్రస్టు ద్వారా అవయవ మార్పిడి జరగాలంటే బాధితుడికి రక్త సంబంధీకులై ఉండాలి. లేదంటే బ్రెయిన్ డెడ్ కేసుల్లో సరిపోయే అవయవం లభించాలి. ఇలా కాకుండా సంతలో సరుకుల్లా అవయవాలను డబ్బుకు అమ్ముకునే దందాకు విజయవాడ కేరాఫ్ అడ్రస్‌గా మారినట్లు ఆరోపణలు ఉన్నాయి.చేతిలో డబ్బుంటే అవయవాలను మార్చుకోవడం పెద్ద కష్టం కాదని కొన్ని ఆస్పత్రులు భరోసా కల్పిస్తున్నాయి. దీంతో ఆస్పత్రుల్లో పనిచేసే టెక్నిషియన్లు, దళారులు ఆర్థిక అవసరాల్లో ఉండే వారిని గుర్తించి ఎర వేస్తున్నారు. గత ఏడాది జరిగిన కిడ్నీ మార్పిడి వ్యవహారంలో బాధితుడికి ఇస్తామన్న డబ్బు అందక పోవడంతో వారిపై ఒత్తిడి పెంచేందుకు గత వారం మీడియా ముందుకు వచ్చాడు. దీంతో ఆస్పత్రి యాజమాన్యం బాధితుడితో స్టాంప్ పేపర్‌పై ఒప్పందం చేసుకోవడంతో పాటు వార్తను వెలుగు చూడకుండా మేనేజ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారిందనే ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కిడ్నీ మార్పిడి వ్యవహారాన్ని తొక్కి పెడుతున్నారని, లక్షల రుపాయల లావాదేవీలు జరిగాయని హైదరాబాద్‌లో మీడియా సంస్థల కార్యాలయాలకు ఫిర్యాదులు అందడంతో వ్యవహారంలో కదలిక వచ్చింది. దీంతో వరుస కథనాలు వెలువడ్డాయి. అప్పటి వరకు వ్యవహారాన్ని బయటకు రానీయకుండా చేసే ప్రయత్నాలు విఫలం కావడంతో పోలీసులు ఖంగుతిన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ ప్రారంభించారు. ఈ కిడ్నీ మార్పిడి వ్యవహారంలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధుల ప్రమేయం ఉందని ప్రచారం జరగడంతో ప్రభుత్వం కూడా స్పందించింది. ఘటనపై పూర్తి స్థాయి నివేదిక అందించాలని వైద్య శాఖను ఆదేశించింది.మరోవైపు కిడ్నీ మార్పిడి వ్యవహారంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కూడా స్పందించింది. కిడ్నీ మార్పిడి వ్యవహారాన్ని సీరియస్ గా తీసుకున్న ఉన్నత అధికారులు, ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ సౌభాగ్య లక్ష్మి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేశారు. కిడ్నీ మార్పిడి చేయాలంటే చట్టపరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని, పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీకి నివేదిక సమర్పించనున్నారు. మరోవైపు అక్రమ అవయవ మార్పిడి జరిగినట్లు స్పష్టమైనా ఈ వ్యవహారంలో పాత్ర పోషించిన పాత్రధారులు, దళారులు, మధ్యవర్తుల్ని కాపాడేందుకు బెజవాడ పోలీసులు నానా తంటాలు పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

## ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

### 54 మంది ప్రయాణికులు సురక్షితం

అనంతపురం కళ్యాణదుర్గం పట్టణ సమీపంలో శనివారం ఉదయం 8 గంటలకి ఆర్టీసీ బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. రాయదుర్గం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కర్నూలులో తెల్లవారుజామున బయలుదేరి ఉదయం 8గంటలకి కళ్యాణదుర్గం సమీపంలోకి రాగానే బస్సు నడుపుతున్న డ్రైవర్ పి. గోపాల్ డ్రైవర్ సీట్లోనే సొమ్ము సిల్లి పడిపోయాడు. వెంటనే అప్రమత్తమైన ప్రయాణికులు బస్సు ఆపి ఊపిరి పీల్చుకున్నారు. ఎదురుగా వస్తున్న మరో ఆర్టీసీ బస్సు డ్రైవర్ సహాయంతో స్పృహ తప్పిన డ్రైవర్ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం ఆర్టీసీ డిపో ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ గోపాల్ ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. మరో డ్రైవర్ సహాయంతో ప్రయాణికులను రాయదుర్గం కి చేర్చారు.

## పటమట సీఐ కాశీ విశ్వనాథ్ దాతృత్వం

విజయవాడ పటమట సీఐ కాశీ విశ్వనాథ్ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి శుక్రవారం రాత్రి మామిడికాయల లోడుతో వెళ్తున్న లారీ బెంజ్సర్కిల్ ఫ్లైఓవర్ పై నుంచి వేగంగా వచ్చి స్క్రూబ్రిడ్జికి రక్షణగా నిర్మించిన సిమెంట్ స్తంభాలను ఢీ కొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మూడేళ్ళ బాలుడు సంజయ్ బోల్తాపడిన మామిడికాయల లారీ కింద ఇరుక్కుపోయి మరణించాడు. శనివారం ఉదయం బాలుడు మృతదేహానికి సీఐ కాశీ విశ్వనాథ్ నివాళులర్పించి, వారి కుటుంబానికి పదివేలు ఆర్థిక సాయం అందించారు.

## గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డును పరిశీలించిన మేయర్ శిరీష్, ఉపమేయర్ అభినయ్

### ఏప్రిల్ 30 తేదీ లోపల గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డును పూర్తి చేయాలి

### మేయర్ డాక్టర్ శిరీష,ఉప మేయర్ భూమన అభినయ్

తిరుపతి తాతయ్యగుంట మాస్టర్ ప్లాన్ రోడ్డును ఏప్రిల్ 30వ తేదీకి అందుబాటులోకి తీసుకురావాలని మేయర్, ఉప మేయర్ అధికారులను, కాంట్రాక్టర్లు ఆదేశించారు. శనివారం ఉదయం మాస్టర్ రోడ్డు సంబంధించి పనులను పరిశీలించారు. అధికారులతో కలిసి మేయర్ శిరీష, ఉప మేయర్ భూమన అభినయ్ రోడ్డుకి ఇరువైపులా టేపుతో పరిశీలించారు. మే మొదటి వారంలో గంగ జాతర ఉత్సవాలు జరుగుతాయని, అందుకు ఏప్రిల్ 30వ తేదీకి పనులు పూర్తిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రమణ్యం, షణ్ముగం, వైఎస్ఆర్సిపి నాయకులు దొడ్డరెడ్డి మునిశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఉదయ్ వంశీ, తులసి యాదవ్, భరణి యాదవ్, చింతా రమేష్, నగరపాలక టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు శారదంబ, సాయి లీల, ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అడవి శ్రీరాంపూర్ గ్రామంలో శ్రీధర్ బాబు పరామర్శ..

కమాన్ పూర్ ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాంద్ పాషా రెండవ కోడలు అతీయా కౌసర్ శనివారం మరణించగా మాజీమంత్రి వర్యులు ఏఐసీసీ కార్యదర్శి మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు... మరియు బిరుదు ప్రభాకర్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సబ్యులను పరామర్శించారు..

# బి.జె.పి. రాష్ట్రానికి చేసిన ద్రోహం దేశంలో ఏ ప్రాంతానికి చేయలేదు

### ఆర్.ఎస్.ఎస్. నియంత్రణలో బి.జె.పి. పాలన సాగుతోంది

### లౌకిక రాజ్యం స్థానంలో హిందూ రాజ్యం ఏర్పడితే దేశానికి పెను ప్రమాదం

### బి.జె.పి., వై.సి.పి. పై పోరాటం, "సి.పి.ఎం. - సి.పి.ఐ. ప్రచార బేరి" లక్ష్యం

బద్వేలు బద్వేల్ లో శనివారం డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుండి నాలురోడ్ల కూడలిలోని సి.ఐ.టి.యు. కార్యాలయం వరకు సి.పి.ఎం. - సి.పి.ఐ., బి.జె.పి హిందుత్వ అజెండాకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార జాత ర్యాలీ నిర్వహించి, సి.ఐ.టి.యు. కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సి.పి.ఎం. జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నేడు దేశంలోని బి.జె.పి. ప్రభుత్వం ఆర్.ఎస్.ఎస్. నియంత్రణలో పనిచేస్తుందని, లౌకిక భారతదేశంలోని చట్టాలన్నీ హిందుత్వ చట్టాలుగా మారుస్తోందని వారు అన్నారు. దేశంలోని ముస్లింలపై, క్రిస్టియన్ల లపై హిందుత్వ మూకలు గో రక్షణ పేరిట దాడులు చేస్తున్నారని, ప్రజల ఆహారంపై ఆంక్షలు రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ హక్కులను పార్లమెంటులో రద్దు చేస్తున్నారని, దేశవ్యాప్తంగా అంబేద్కర్ గారు ప్రవేశపెట్టిన ఎంప్లాయిమెంట్ ఎక్సైజ్ శాఖనే బి.జె.పి. ప్రభుత్వం రద్దు చేస్తున్నదని వారు తెలిపారు. బి.జె.పి. కనుసనల్లోనే రాష్ట్రంలో వై.సి.పి., టి.డి.పి, జనసేన పార్టీలు రాష్ట్ర రాజకీయాలు చేస్తున్నాయని, రాష్ట్రానికి ద్రోహం చేసిన బి.జె.పి.ని పల్లంతా మాట కూడా అనలేకపోతున్నారని వారు విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల తీర్పును దృష్టిలో పెట్టుకొని బిజెపి అనుకూల వైసీపీ వైఖరి మార్చుకోవాలన్నారు. ప్రత్యేక హోదా, కడప ఉక్కు, రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరంకు రాష్ట్ర బడ్జెట్ నుంచి ఖర్చుపెట్టిన మూడు వేల కోట్ల రూపాయలు కూడా కేంద్రం నుంచి తేంచుకోలేని, దౌర్భాగ్య పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడిందన్నారు. పేదరిక నిర్మూలన కొరకు ప్రణాళికలు తయారుచేయడానికి, జన గణనతో పాటు, కులగనన కూడా చేయాలని మోడీ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ , బీసీ, కుల గణన చేయకుండా దాటవేస్తోందన్నారు. సి.పి.ఐ. జిల్లా కార్యదర్శి జి.చంద్ర మాట్లాడుతూ ... బీ.జే.పీ. ప్రభుత్వం దేశంలో నిరంకుషత్వంగా పరిపాలన సాగిస్తున్నదని, ఆహారంపై నిషేధం పెడుతున్నదని, దేశంలో ఫెడరల్ వ్యవస్థను ప్రక్కన పెట్టి ఒకే భాష ఒకే సంస్కృతి ఒకే ఆహారం అనే విధానాలు పెడుతుందన్నారు. బి.జె.పి. నీ గద్దదించాల్సిన అవసరం ఏర్పడిందని వారు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్, డివిజన్ సహాయ కార్యదర్శి పి.సి.ఎం.రాజు, సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు పి.చాంద్ బాషా, సిపిఎం బద్వేల్ రూరల్ కమిటీ కార్యదర్శి డి.వెంకటేష్. సి.పి.ఐ. జిల్లా సమితి సభ్యులు పి.వి.రమణ, పట్టణ కార్యదర్శి బాలు, గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య, సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు ఇ.రమణ, గిలక రాజు, ఎస్ .మస్తాన్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.చిన్ని , డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు షరీఫ్, నాగార్జున చేతి వృత్తిదారుల నాయకులు పి.నాగరాజు.

# రాహుల్ గాంధీ పై వేటు ... రాజ్యాంగానికి తూట్లు




కర్నూల్ ప్రతినిధి ఏప్రిల్ 15 విభారె న్యూస్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ ఇంటి పేరు పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో సూరత్ న్యాయస్థానంలో ఆయనకు జైలు శిక్ష విధించడం ఆయనపై ఎంపీగా అనర్హత వేటు వేస్తూ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడం ఆ ప్రజాస్వామికమని, రాహుల్ గాంధీ పై వేటు రాజ్యాంగానికి తూట్లు అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు తెలిపారు. శనివారం ఉదయం రాహుల్ గాంధీని ఎంపీ పదవికి అనర్హుడుగా ప్రకటిస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నిరసనగా వివిధ రాజకీయ పార్టీలతో ప్రజాసంఘాలతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ ఎవరైనా ప్రతిపక్షం ప్రశ్నిస్తే వారిపై కేసులు వారిపై ఈడీ రైడింగులు చేయించడం కక్షసాధింపు ఇటువంటి నియంతలు చరిత్రలో చరిత్రహీనులుగా మిగిలిపోతారు అన్నారు. గాంధీ మార్గంలో రాహుల్ గాంధీ పయనిస్తున్నారని, ప్రజా పోరాటంతో

*జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యం సుధాకర్ బాబు*

ప్రధాని మోడీని పదవిచ్యుతుని చేయడం ప్రజలకే సాధ్యమన్నారు. మోడీ వ్యవహరిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు. మోడీ ఎన్ని కుయుక్తులు చేసిన ప్రజా మద్దతు రాహుల్ వైపు ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇల్లును ఖాళీ చేయించిన జైల్లో వేసిన ప్రజల పక్షాన ఉంటానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారన్నారు. ప్రజా సంఘాలతో వివిధ రాజకీయ పార్టీలతో సమిష్టి పోరాటం చేసి కార్యాచరణ చేపట్టబోతున్నామని ఆయన హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం మోడీకే దక్కిందన్నారు. జవహర్లాల్ నెహ్రూ ప్రభుత్వ హయంలో ప్రతిపక్ష నేతలను ఎంతో గౌరవించేవారు అని, కానీ మోడీ ప్రభుత్వంలో ప్రతిపక్షాలను అచివేయడం చూస్తుంటే ఆయన ఓటమికి మార్గమైందన్నారు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలైన మీడియాపై కూడా తన పెత్తనం చెలాయించడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ నాడు ఆంగ్లేయులతో పోరాడిన కాంగ్రెస్ పార్టీ నేడు నల్లదొరలతో పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు చెడ్డవారితో పెట్టుకొని తన్నులు తింటారు మంచి వారితో పెట్టుకుంటే పతనమవుతారని పెద్దలు చెప్పిన మాటలు మోడీ తెలుసుకోవాలన్నారు.దళిత సంఘం సీనియర్ నాయకులు త్యాగరాజు మాట్లాడుతూ ఆనాడు ఇందిరా గాంధీ బ్యాంకులను జాతీయం చేస్తే, నేడు మోడీ బ్యాంకులను లూటీ చేయిస్తూ బ్యాంకులతో అనేక కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు . మోడీ సొంత రాష్ట్రంలోనే ఎక్కువ మంది నేరాలకు పాల్పడుతూ రాయల్ గా బతుకు జీవనం సాగిస్తున్నారన్నారు. మోడీ అమిత్ షా నిర్ణయంతోనే కొంతమంది విదేశాలకు వెళ్ళిపోయారన్నారు . దేశంలో జరుగుతున్న అరాచకాలను గమనించిన రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టి వివిధ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని ప్రజల్లో ఉన్న భావాలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను దేశంలో దళితులపై జరుగుతున్న అత్యాచారాలు తెలుసుకొని, గమనించి ఆర్థిక నేరాళ్ల గురించి పార్లమెంట్లో ప్రశ్నిస్తే మోడీ ఎందుకు సమాధానం చెప్పలేదని ఆయన ప్రశ్నించారు .దేశంలో మోడీ మైలేజ్ తగ్గిపోతుందని భావించి రాహుల్ పై కేసులు నమోదు చేయించడం ఆ ప్రజాస్వామికమన్నారు. మోడీ వల్ల భారతదేశానికి ఎటువంటి ప్రయోజనం చేకూరాలేదని, వారి పార్టీకి చెందిన ఎంతోమంది ప్రజాప్రతినిధులకు శిక్షలు వేసిన నేరగాళ్లు అని ముద్ర వేసిన ఎందుకు వేగంగా వేటు వేయలేదని ఆయన ప్రశ్నించారు. మోడీ ఆదానిపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. కర్నూల్ బార్ మాజీ అధ్యక్షులు ఓంకార్ మాట్లాడుతూ ప్రతిపక్షాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని చట్టాలను చుట్టాలుగా మార్చుకొని పాలన సాగిస్తే ప్రజల్లో తిరుగుబాటు మొదలవుతుందన్నారు రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం సరైన నిర్ణయం కాదన్నారు.బీసీ సంఘం జిల్లా నాయకులు శేషఫణి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజలు ఎదుర్కొంటున్న వాటిపై ఎవరైనా సామాజిక స్పృహ కలిగిన వారు ప్రశ్నిస్తే వారిని నక్సలైట్ అని ముద్ర వేసి కేసులు బనాయించడం జైల్లో వేయించడం తగదన్నారు రాహుల్ గాంధీ, గాంధీ మార్గంలో పయనించడం వల్లే నియంతలు వస్తారన్నారు. సీనియర్ జర్నలిస్ట్ సత్యం మాట్లాడుతూ పాలకులు సక్రమమైన పాలన సాగించాలని వక్రమార్గంలో పాలన సాగిస్తే ప్రభుత్వం కూలిపోతుందన్నారు రాహుల్ గాంధీ పై వేటు వేయడం సరైన నిర్ణయం కాదని మోడీ వివరించిన తీరు బిజెపి పార్టీకే మచ్చా అన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సోమ సుందరం మాట్లాడుతూ దుష్టశక్తులు కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని చూస్తున్నారని రాహుల్ గాంధీ దేశవ్యాప్త పర్యటనతో దేశ ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నాడని నెపంతో ప్రధాని మోడీ తప్పుడు కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. రాయలసీమ మాదిగ దండోరా నాయకులు అనంతరత్నం మాట్లాడుతూ మోడీకి మోడీ బచావో అంటూ నినాదాలు చేస్తూ మోడీ వ్యవహరిస్తున్న తీరు ఎవరు కూడా సమర్ధించరని ఇందిరాగాంధీ కుటుంబంకు ఒక చరిత్ర ఉందని ఆ చరిత్ర తెలుసుకొని ఆయనకు మైలేజ్ పెరుగుతుందని ఈర్షతో మోడీ కేసులు బనాయించడం జరిగిందని దీనిని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్ ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న పత్తికొండ నియోజకవర్గం ఇన్చార్జి బి క్రాంతి నాయుడు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు డబ్బు సత్యరాజు మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షురాలు ఎస్ ప్రమీల మాజీ ఎంపీటీసీ బి నాగరాజు వివిధ పార్టీల మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 15 విభారె న్యూస్ :-శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని పలు మసీదులలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. శనివారం పట్టణంలోని జుమ్మా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఏపీపీఎస్సీ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి నౌమన్, పలువురు కౌన్సిలర్లు, పుర ప్రముఖులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కౌన్సిలర్లు సయ్యద్ తబ్రేజ్, అబ్దుల్ సమద్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ కలాంలు ఎమ్మెల్యే, ఎంపీలకు టోపీలను పెట్టి, శాలువాలతో సత్కరించి మసీదులోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పాలు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కఠోరమైన ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ అల్లాహ్ కరుణా కటాక్షాలు, కృప వారిపై ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్, 6వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ కలాం, స్థానిక నాయకులు, జామియా మసీదు కమిటీ చైర్మన్ అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

## అలిపిరి ఎంత నిజమో... కోడికత్తి అంతే

విశాఖపట్టణం, ఏప్రిల్ 15, విశాఖ ఎయిర్ పోర్టులో కోడికాత్తితో జనపల్లి శ్రీనివాసరావు అనే యువకుడు సీఎం జగన్ పై చేసిన దాడి విషయంలో ఎన్ఐఏ కౌంటర్ రిపోర్టులో ఉన్న విషయాలు విపక్ష నేతలకు ఎలా తెలుసని వైఎస్ఆర్సీపీ నేతలు ప్రశ్నించారు. విశాఖ ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడి వాస్తవమని విద్యా శాఖామంత్రి బొత్సా సత్యనారాయణ స్పష్టం చేశారు. కోడికత్తి కేసులో ఎన్ఐఏ రిపోర్టును కొన్ని వార్తా సంస్థలు వక్రీకరిస్తున్నాయన్నారు. కోడి కత్తి దాడి జగన్ చేయించుకున్నారన్న భావన కల్పిస్తున్నారని మండిపడ్డారు. జగన్ పై ఎయిర్ పోర్ట్లో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరపాలన్నదే తమ డిమాండ్ అన్నారు. అలిపిరిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై నక్షల్స్ దాడి చేశారని... అది కూడా రాజకీయ లబ్దికోసం బాబు చేయించుకున్నాడా అంటూ ప్రశ్నించారు. కోడికత్తి దాడికి పాల్పడిన శ్రీనివాస్ ఏ ఉద్దేశ్యంతో చేశాడో తెలియాలన్నారు. ఎన్ఐఏ రిపోర్ట్లో ఏముందో ఎలా తెలిసిందని మంత్రి బొత్స ప్రశ్నించారు.చంద్రబాబుపై రోజా విమర్శలుజగన్ స్టిక్కర్ల మీద చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని రోజా మండిపడ్డారు. టీడీపీ, జనసేన వాళ్లు దొంగతనంగా వెళ్లి పోటీగా స్టిక్కర్లు అంటిస్తున్నారు. ఒక పది ఇళ్లకు ఇలా చేసి తమ ఎల్లో మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. టిట్కో ఇళ్ల దగ్గర చంద్రబాబు సెల్ఫీలు తీసుకుంటున్నారు. అది సెల్ఫీ కాదు, సెల్ఫ్ గోల్. మా నగరిలో లేదా మీ కుప్పంలో ఏ ఇంటికి ఎంత లబ్ధి చేకూరిందో చూద్దామా? ఇదే నా సవాల్. ఈ సవాల్ తీసుకుంటావా చంద్రబాబూ? రాజకీయాల్లో వంద శాతం సంతృప్తి చేయగలమా? అనే డౌట్ ఉండేది. కానీ జగన్ పాలనలో చేసి చూపించారన్నారు. 'మెగా సర్వే చేయటానికి దమ్ము ఉండాలి. సీఎం జగన్కు దమ్ముంది. తన పాలనపై నమ్మకం ఉంది. అందుకే ఏడు లక్షల మంది సర్వేలో పాల్గొంటున్నారు. ప్రజలంతా మాకు మద్దతు తెలుపుతున్నారు. వాలంటీర్లంతా జగన్ సైనికుల్లాగా పని చేస్తున్నారు. ఆయన మీద నమ్మకంతో అన్ని వర్గాల వారు ఉన్నారు. గతంలో ఏ ఆఫీసు చుట్టూ తిరిగినా పని జరగలేదని జనం చెప్తున్నారు. ఇప్పుడు జగన్ పాలనలో ఇంట్లో నుంచి బయటకు రాకుండానే వాలంటీర్లు చేసి పెడుతున్నారని చెప్తున్నారు. అందుకే జగన్ సైన్యం అంటే ప్రజలకు అంత ప్రేమ అని రోజా చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనకు, సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనకూ ఉన్న తేడాను ప్రజలు గమనించారని, అందుకే ప్రజలంతా మా భవిష్యత్తు నువ్వే జగన్ అంటున్నారని మంత్రి జోగి రమేష్ అన్నారు ఏడు లక్షల మంది సైన్యం అక్కాచెల్లెమ్మల ఇళ్లకు వెళ్లగా.. వారంతా ఎంతో అభిమానంతో మెగా సర్వేకు సహకరిస్తున్నారని చెప్పారు.

## డోన్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం --- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 15 విభారె న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డోన్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని,ఇందులో భాగంగానే రూ.750 కోట్లతో సోమయాజుల పల్లె నుండి డోన్ వరకు జాతీయ రహదారి పనులను వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తున్నామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శనివారం మండల పరిధిలోని సీతారామ పురం గ్రామంలో ప్రసంగించారు.ముందుగా రూ.280 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించి, సీతా రామాపురం మెట్ట నుండి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర ప్రారంభం కాగానే కొద్దీ సమయానికి రోడ్డు చివర్లో ఉన్న తేనెటీగలు పాదయాత్ర లో పాల్గొన్న వారిపై ఒక్కసారిగా దాడి చేశాయి.ఈ తేనెటీగలు దాడిలో నాయకులు, కార్యకర్తలతో పాటు విలేకర్లు సైతం తేనె తీగల బారిన పడ్డారు. వీరిని వెంటనే ప్రభుత్వం ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం నిర్వహించారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాదయాత్రలో చేసిన విమర్శలకు,ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మేం రెండు దఫాలుకే గోరుకళు ళ్ళ రిజర్వాయర్ నుండి రూ.330 కోట్లతో నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచి నీటిని డిసెంబర్ నాటికి అందించబోతున్నామని,మీ తండ్రి చంద్రబాబు 8 సార్లు కుప్పంలో ఎమ్మెల్యే, ముఖ్యమంత్రిగా పని చేసినా ఇంటింటికి మంచి నీళ్లు ఇవ్వని పరిస్థితి,ఇక ఇసుక మాఫియా అంటే, తమ నియోజకవర్గ పరిధిలో అసలు నడులే లేవని, మైనింగ్ మాఫియాలో 90 శాతం టీడీపీ నాయకులే ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుబ్బమ్మ,గ్రామ నాయుకులు తిరుమలేష్ రెడ్డి,దామోదర్ రెడ్డి,గోవింద ఆచారి, ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి, సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, చంద్ర రెడ్డి,బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, మద్దిలేటిస్వామి ఆలయ చెర్మన్ రామచంద్రుడు,పిఏలు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి,ఎంపీడీవో వెంగన్న,నాయకులు దస్తగిరి, పిట్టల జాకీర్,జయ రామిరెడ్డి, రమణా రెడ్డి,అల్తాఫ్,సర్పంచ్లు కోడె వెంకటేశ్వర్లు,యుగంధర్ రెడ్డి,జయ ప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రంగ స్వామి, మురళీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ పాలన బ్రిటీష్ పాలనను మించిపోయింది




*---- ప్రజాస్వామ్యం రాజ్యాంగం ప్రమాదంలో ఉంది*

*---- జె.లక్ష్మీ నరసింహా యాదవ్*

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 15 విభారె న్యూస్ :-నరేంద్ర మోదీ పాలన బ్రిటిష్ పాలనను మించిపోయిందని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో ఉందని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంటరీ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ సభ్యుడు జె.లక్ష్మి నరసింహ యాదవ్ ఆరోపించారు. దేశంలో చాలా రకాలుగా సమస్యలు పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటుంటే వాటిపైన మోడీకి ధ్యాసే లేదు కాని రాహుల్ గాంధీకి పేరు ప్రఖ్యాతలు పెరుగుతున్న తరుణంలో ఇలాంటి దారుణాలకు వడిగడుతున్న నరేంద్ర మోడీని దేశ ప్రజల అసహ్యించుకునే స్థితికి దిగజారిపోయారని ప్రధాని నరేంద్ర మోడీ కనుసన్నల్లో కేంద్రంలో బిజెపి పాలిత రాష్ట్రాలు అనేక కుంభకోణాలు ప్రశ్నార్థకమైన లావాదేవీలు జరిగాయన్నారు.దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ సంస్థలు అన్నిటిని ప్రైవేటుపరం చేస్తూ ఆదాని అంబానీ లాంటివారికి దేశ సంపదను దోచి పెడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు ఒక రైతు 30 వేల రూపాయలు అప్పు ఉంటే చెల్లించకపోతే తన ఇల్లు సామాన్లు జప్తు చేసే పరిస్థితి ఏర్పడింది వేలకోట్ల రూపాయలు అప్పులు తీసుకొని దేశాన్ని విడిచిపోతున్న వాళ్లను బిజెపి ప్రభుత్వం ఏం చేయలేకపోగా వారికి వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఈ నెల 24వ తేదీన జరిగే చలో విజయవాడ జై భారత్ సత్యాగ్రహ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, నంద్యాల బీసీ సెల్ అధ్యక్షులు సంపంగి రామకృష్ణ , నంద్యాల పట్టణ ఉపాధ్యక్షుడు ఆనందరావు , జిల్లా ట్రెజరీ ఎస్ వై డి ప్రసాద్ , ఆళ్లగడ్డ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంజీవ కుమార్, నాయకులు పాల్గొన్నారు. రక్షణకు సంబంధించి ఆయుధాలు కొనుగోలు అవకతవకలు చోటు చేసుకున్నాయి అవినీతిపై బిజెపి రుణాల ప్రమాణాలతో మాట్లాడుతున్నారని ఇది చరిత్రకు సత్యం కోట్లాదిమంది యువతకు అవసరమయ్యే ఉద్యోగాలను కల్పించడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడుస్తు బీజేపీ ప్రభుత్వం కొనసాగిస్తుంది. ఇవాళ వారం క్రితం ఆదానికి అంబానికి 20వేల కోట్ల రూపాయలు ఎస్బిఐ నుంచి మాఫీ చేసింది బిజెపి ప్రభుత్వం కాదా మరి ఇలాంటివన్నీ పార్లమెంట్లో ప్రశ్నిస్తున్నారని రాహుల్ గాంధీ గారిని పార్లమెంట్ నుంచి తప్పించడాని ప్రజాసామానికి గొడ్డలి వేటు కదా అని ప్రశ్నించారు దేశంలో 2024 లో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేశ ప్రజలు సాగానంపడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. త్వరలో నరేంద్ర మోడీ మీద ఈ దేశంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసినందుకు నిరుద్యోగుల తరఫున ప్రభుత్వ ఉద్యోగుల తరపున పరువు నష్ట ధావ వేస్తామని లక్ష్మీ నరసింహా యాదవ్ తెలియజేశారు.

## సోషల్ పరిక్ష కు 254మంది గైహాజరు

నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 15 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా లో శనివారం నాడు జరిగిన సోషల్ పరిక్షకు 254 మంది గైహాజరు అయ్యారని జిల్లా విద్య శాఖధికారి అనురాధ ఓ ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లా యందు సోషల్ పరిక్ష ప్రశాంతంగా జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరిక్షలు సజావుగా నిర్వహించామని అన్నారు. నంద్యాల జిల్లా యందు 125 పరిక్షా కేంద్రాలలో 22797 విద్యార్థులకు గాను 22543 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. 8 పరిక్షా కేంద్రాలను తనిఖీ చేశామన్నారు . జిల్లా వ్యాప్తంగా 5 ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు 32 పరిక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు.

## యువ గళం పాదయాత్ర లో భూమ బ్రహ్మానందరెడ్డి



నంద్యాల మా ప్రతినిధి ఏప్రిల్ 15 విభారె న్యూస్ :-. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర శనివారం నాడు కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం నుండి ప్రారంభం అవుతున్న సందర్భముగా, నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి లోకేష్ గారితో మరియు పత్తికొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కె.యి. శ్యామ్ బాబు తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు నంద్యాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సామాన్య భక్తులకే పెద్ద పీట

తిరుమల, ఏప్రిల్ 15, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశం శనివారం జరిగింది. టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన తిరుమలలోని అన్నమయ్య భవన్ లో పాలక మండలి భేటీ అయింది. ఈ భేటీలో 65 అంశాలపై చర్చించిన పాలక మండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వేసవి సెలవుల్లో భక్తుల రద్దీపై టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల రద్దీ దృష్ట్యా వీఐపీ దర్శనాలు తగ్గించాలని నిర్ణయించింది. సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రత్యేక దర్శనాలు కుదించామని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. నడకదారి భక్తులకు దర్శన టికెట్లు కేటాయిస్తున్నామన్నారు. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలు, కళ్యాణం విజయవంతంగా జరిగాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు కొనుగోలు చేయాలని టీటీడీ నిర్ణయించింది. లడ్డు ప్రసాదం తయారీకి కూడా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన పంటలు ఉపయోగించాలని నిర్ణయం తీసకున్నారు. దీని కోసం ధరలపై పాలకమండలిలో చర్చించామని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.గంగమ్మ ఆలయానికి రూ3.12 కోట్లు "టీటీడీ గోడౌన్లు, కోల్డ్ స్టోరేజ్ ఆధునీకరణకి రూ.1 కోట్లు కేటాయించాలని నిర్ణయించాం. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి రూ3.12 కోట్లు కేటాయిస్తాం. తిరుపతి విద్యాసంస్థలలో కాంట్రాక్ట్ సిబ్బంది కొనసాగిస్తూ, అవసరమైన శాశ్వత ఉద్యోగుల నియమించాలని నిర్ణయించాం. దిల్లీ ఎస్వీ కాలేజ్ లో ఆడిటోరియం అభివృద్ధి 4.13 కోట్లు కేటాయించాం. దిల్లీలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుమల తరహా మే నెల 3 నుంచి 16 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం. తిరుపతిలో శ్రీనివాస సేతు త్వరగా పూర్తి చేయాలని, అవసరమైన నిధులు మంజూరు చేయాలని నిర్ణయించాం. సాంకేతిక కారణంగా ఫ్లైఓవర్ నిర్మాణం ఆలస్యం అవుతుంది. విదేశీ కరెన్సీ మార్పిడికి అనుమతులు వచ్చాయి. పారిన్ కరెన్సీ పై వచ్చే వడ్డీపై కూడా సమాచారం ఇవ్వాలని కేంద్రం కోరింది." - వైవీ.సుబ్బారెడ్డి, టీటీడీ పాలక మండలి ఛైర్మన్ శ్రీ పద్మావతి వైద్య కళాశాలలో రూ.53.62 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు పాలకమండలి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతిలోని స్విమ్స్ పరిధిలో గల శ్రీ పద్మావతి మహిళా వైద్యకళాశాలలో టీబీ, చెస్ట్, స్కిన్ ఇతర ఐసోలేషన్ వార్డులు, స్టాఫ్ క్వార్టర్స్, హాస్టళ్ల నిర్మాణ పనుల కోసం రూ.53.62 కోట్లు మంజూరు చేశామన్నారు. టీటీడీ అవసరాలకు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన 12 రకాల ఉత్పత్తుల కొనుగోలుకు ధరల నిర్ణయంపై రైతు సాధికార సంస్థ, మార్క్ ఫెడ్ తో చర్చించేందుకు టీటీడీ బోర్డు సభ్యులు డా. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సనత్ కుమార్, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో కమిటీ ఏర్పాటు చేశారు. అలిపిరి మార్కెటింగ్ గోడౌన్ వద్ద నూతన గోడౌన్ల నిర్మాణానికి రూ.18 కోట్లు, కోల్డ్ స్టోరేజి నిర్మాణానికి రూ.14 కోట్లు టీటీడీ మంజూరు చేసిందన్నారు. గుంటూరుకు చెందిన దాత ఆలపాటి తారాదేవి రూ.10 లక్షలతో వెండి కవచాన్ని శ్రీ బేడి ఆంజనేయస్వామివారికి అందించేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఆధునీకరణ పనులకు రూ.3.12 కోట్లతో టెండరుకు ఆమోదం ముద్ర వేశారు.

## శభాష్ పురం గ్రామస్తులతో నారా లోకేష్ భేటీ

పత్తికొండ పత్తికొండ నియోజకవర్గం శభాష్ పురం గ్రామస్తులు టీడీపీ ప్రధాన కార్యదర్శి లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. శభాష్ పురం గ్రామంలో సాగు, తాగునీటి సమస్య అధికంగా ఉంది. వేసవిలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్, పైప్ లైన్, కుళాయిలు లేకపోవడంతో కిలోమీటరు దూరంలో ఉన్న పొలాల బోర్ల వద్దకువెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. గత ప్రభుత్వంలో గ్రామంలో బోర్లు వేయించారు, పైప్ లైన్ వేసేలోపు ప్రభుత్వం మారిపోవడంతో పనులు నిలచిపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం సాగు, తాగునీటి సమస్యలను పరిష్కరించకపోవడంతో ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సి వస్తోంది. పత్తికొండ, తుగ్గలిలో ఎటువంటి పరిశ్రమలు లేకపోవడంతో నిరుద్యోగులకు పొట్టచేతబట్టుకొని సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని అన్నారు.లోకేష్ స్పందిస్తూ టిడిపి ప్రభుత్వ హయాంలో జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీరు అందించే పథకానికి శ్రీకారం చుట్టాం. 30శాతం పనులు పూర్తయ్యాక ప్రభుత్వం మారిపోయింది. వైసిపి అధికారంలోకి వచ్చాక ఆ పథకానికి రాష్ట్రప్రభుత్వ వాటా నిధులు ఇవ్వకుండా పనులు ఆపేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటింటికీ కుళాయి పథకాన్ని పూర్తిచేస్తాం. పత్తికొండ నియోజకవర్గంలో సోలార్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**